కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

నీలగిరి శంఖారావం

సమగ్ర సమాచార దర్శిని

తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ | సంపుటి :05 | సంచిక :187 | ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ | ఆదివారం 15-11-2026 | పేజీలు : 4 | వెల : రూ. 3/-

కాంగ్రెస్‌ను రేవంతే ముంచేస్తారు.. 20 ఏళ్ల పాటు కోలుకోలేదు..



హైదరాబాద్,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీని, రేవంత్ సర్కార్ పాలనను ఎండగట్టారు. ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ వ్యవహారశైలి, ఆయన వాడుతున్న భాష ఆ పదవికి తగినట్లుగా లేదన్నారు. దేశ ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడుతున్నారని, రాజ్యాంగ సంస్థలను అపహాస్యం చేయడంతో పాటు దేశ రక్షణ కోసం పోరాడే సైనికులను సైతం అవమానించే స్థాయికి దిగజారారని ఆయన ఆరోపించారు.గాంధీ కుటుంబానికి ప్రజలు ఎన్నో పదవులు కట్టబెడితే.. ఇవాళ రాహుల్ గాంధీ దేశాన్ని అవమానిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యం ఉంది కాబట్టే ఆయన దేశవ్యాప్తంగా పాదయాత్రలు చేయగలుగుతున్నారని, సుప్రీంకోర్టుకు వెళ్లగలుగుతున్నారని గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పాలనంతా కుంభకోణాలు, బాంబు పేలుళ్లతో నిండి ఉండేదని.. ఆ పేలుళ్లలో వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఈటల అన్నారు. రాజీవ్ గాంధీ హయాంలో ఉమ్మడి ఏపీలో ఐదేళ్లలో ఐదుగురు ముఖ్యమంత్రులను మార్చి ప్రజాస్వామ్యాన్ని ఆ పార్టీ ఖూనీ చేసిందన్నారు. దీనికి భిన్నంగా గతంలో వాజ్‌పేయి ప్రపంచ వేదికలపై భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టారన్నారు. 12 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నప్పటికీ ప్రధాని మోదీ ఒక్క అవినీతి మరక అంటించుకోలేదన్నారు. 2014 నుండి ఉగ్రవాదాన్ని పూర్తిగా నియంత్రించడంతో పాటు, ప్రపంచ దేశాలకు అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదిగిందని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్, నేపాల్, ఫ్రాన్స్ దేశాల్లో జరిగినట్లుగా మన దేశంలో కూడా అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోను పూర్తిగా తుంగలో తొక్కారని ఈటల విమర్శించారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు.సమ్మిట్‌ల పేరుతో రాహుల్ గాంధీ స్నేహితుడైన జార్జ్ సోరోస్‌ను తీసుకువచ్చారని ఈటల ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగని 42 ఇస్లామిక్ దేశాల ప్రతినిధులను పిలిచారన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్‌లను దేవాలయాలుగా భావించే ఈ దేశంలో, పార్లమెంట్‌లో నిజం మాట్లాడే దమ్ము రాహుల్ గాంధీకి లేదన్నారు. ఈ అంశాలపై ఆయనతో చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. అటు రాష్ట్రంలో హైడ్రా పేరుతో సాగుతున్న కూల్చివేతలపై ఈటల స్పందించారు. పేదల ఇళ్లను కూల్చడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కోర్టుకు చెబుతున్నారని, కానీ వాస్తవానికి సామాన్యుల ఇళ్లను కూల్చివేశారని ఆరోపించారు. సినీ నటుడు నాగార్జునకు చెందిన కట్టడాలను కూల్చినప్పటికీ, వాటి విలువ కంటే ఆయనకు ఎక్కువ మేలే చేశారన్నారు.సమయం వచ్చినప్పుడు ఆ వివరాలన్నీ బయటపెడతామని వ్యాఖ్యానించారు. 'హైడ్రా' అనే పేరును హిట్లర్ నుండి తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని, హిట్లర్ మీకు ఆదర్శమా? అని నిలదీశారు. ముందుగా మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు న్యాయం చేసి ఆ తర్వాతే ప్రక్షాళన చేపట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే రాబోయే 20 ఏళ్ల పాటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ కోలుకోకుండా ఆయనే చేసి వెళ్ళిపోతారన్నారు. రాష్ట్రంలో మరలా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే ఆస్కారమే లేదని.. మంత్రులు, ఎమ్మెల్యేలు ఆలోచించుకోవాలని ఈటల రాజేందర్ హితవు పలికారు.

కేంద్ర మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ ?



న్యూఢిల్లీ,కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ళకు దగ్గర పడుతోంది. దాంతో ప్రభుత్వ పనితీరుని సమీక్షించుకుంటూ కేంద్ర మంత్రుల సమర్ధతని కూడా సరి చూసుకుంటూ పూర్తి స్థాయిలో మంత్రి వర్గ ప్రక్షాళన చేపట్టాలని కేంద్ర పెద్దలు భావిస్తున్నారని ప్రచారం సాగుతోంది. నిజానికి ఈ రకమైన వార్తలు గత ఆరు నెలల నుంచి వినిపిస్తున్నా ఇపుడు తగిన ముహూర్తం తోసుకుని వచ్చింది అని అంటున్నారు. ఎందుకంటే కొత్త ఏడాది మొదట్లోనే ఉత్తర ప్రదేశ్ సహా దేశంలో పలు కీలక రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. దాంతో ఆయా రాష్ట్రాలలో రాజకీయ సామాజిక అంశాలు ఇతర సమీకరణల ఆధారంగా మంత్రులను తీసుకోవాలని కేంద్ర పెద్దలు చూస్తున్నారు. అందువల్ల ఇంతకు మించిన సమయం లేదని భావిస్తూ ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు అని అంటున్నారు.

కొందరు మాజీలు అవుతారా :

ఇదిలా ఉంటే కేంద్ర మంత్రి వర్గం పూర్తి స్థాయి సమావేశం ఈ నెల 18న జరగనుందని తెలుస్తోంది. ఈ మంత్రివర్గ సమావేశానికి క్యాబినెట్, స్వతంత్ర, సహాయ మంత్రులందరూ హాజరవుతారు అని అంటున్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మంత్రుల పనితీరు కూడా చర్చించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. బహుశా మాజీలు కాబోయే వారికి ఇది చివరి కేబినెట్ మీటింగ్ కూడా కావచ్చు అని హస్తిన వర్గాలలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇక మంత్రివర్గ విస్తరణకు ముందు ఇలాంటి పూర్తి స్థాయి కేబినెట్ మీట్ సాగడంతో కచ్చితంగా విస్తరణ ఉంటుందని అంటున్నారు. గతంలో కూడా పూర్తి స్థాయి మంత్రి వర్గం సమావేశం తరువాత విస్తరణ జరిగింది అని గుర్తు చేస్తున్నారు.

ఆ రోజునే అంటూ :

ఇక ఈ నెల 23 మంత్రి వర్గ విస్తరణ జరుగుతుంది అంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. ఈసారి జరిగే మంత్రి వర్గ విస్తరణలో పెద్ద ఎత్తున స్థానాలు మారుతాయని అంటున్నారు. ప్రస్తుతం ఉన్న వారిలో వయో వృద్ధులను పక్కన పెడతారు అని అంటున్నారు. అలాగే పనితీరు సరిగ్గా లేని వారిని తప్పిస్తారు అని అంటున్నారు. అలాగే ప్రహ్లాద్ జోషీ, అశ్విని వైష్ణవ్ వంటి కేంద్ర మంత్రుల మీద మూడు నాలుగు శాఖల భారం ఉంది. అందువల్ల ఈ శాఖలను వారి నుంచి తీసుకుని కొత్త వారికి ఇస్తారు అని అంటున్నారు. అలాగే ఎన్డీయే మిత్రులకు కూడా చోటు ఇస్తారు అని చెబుతున్నారు.

ఖాళీలు భర్తి :

ఇక కేంద్ర మంత్రి వర్గంలో 80 దాకా మంత్రులకు చాన్స్ ఇవ్వవచ్చు అని అంటున్నారు. ప్రస్తుతానికి 10 దాకా ఖాళీలు ఉన్నాయి. అలాగే ఉన్న వారిలో కనీసంగా పది నుంచి పదిహేను మందిని వివిధ సమీకరణ ఆధారంగా తప్పిస్తాని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ లెక్కన చూస్తే కనీసంగా ఇరవై మంది దాకా కొత్త ముఖాలను చూసే అవకాశం ఉందని అంటున్నారు. అలాగే కేంద్ర మంత్రుల మీద భారాన్ని తగ్గించి ఒక్కో మంత్రికి ఒక్కో ప్రధాన శాఖను ఇచ్చేలా చూస్తారు అని అంటున్నారు. ఏది ఏమైనా 2027, 2028లలో జరిగే అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2029 ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకుని కేంద్ర మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అంటున్నారు. చూడాలి మరి ఈ ప్రచారం అయినా నిజమవుతుందో లేదో.

దేశంలో ఫాసిస్ట్ పాలన.. కేసీఆర్‌ది మోసపూరిత చరిత్ర..

హైదరాబాద్, దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ వేదికగా జరుగుతున్న 'భారత్ సమ్మిట్ 2.0' కార్యక్రమంలో వారు వేర్వేరుగా మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో పాటు రాష్ట్రంలోని బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు.తొలుత టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమారు గౌడ్ మాట్లాడతూ.. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో ఫాసిస్ట్ పాలన నడుస్తోందని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే జర్నలిస్టులపై వేధింపులకు పాల్పడటం, వీసాలను రద్దు చేయడం అత్యంత దారుణమన్నారు.మరోవైపు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఫోన్ ట్యాపింగ్ కు గురవడం మరింత బాధాకరణని టీపీసీసీ చీఫ్ అన్నారు. దేశంలో ప్రతిపక్ష నాయకుడి ఫోన్ నే ట్యాప్ చేశారంటే.. పాలన ఏ విధంగా అర్థం చేసుకోవచ్చన్నారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీదని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ ప్రశంసలు కురిపించారు. రాహుల్ గాంధీ లేవనెత్తిన అంశాలతో పాటు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అటు బీఆర్ఎస్ నేతలపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గతంలో 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది కేసీఆర్ అని ఆయన ఆరోపించారు. దళిత ముఖ్యమంత్రి హామీ ఏమైందో కేటీఆర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి ఎలా చేయాలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోవాలని



హితవు పలికారు.దేశానికి కాబోయే ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆయనను రీ-లాంచ్ చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు చూస్తుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ లేనిదే తెలంగాణ రాష్ట్రం సాకారమయ్యేది కాదని వ్యాఖ్యానించారు. తాము రాసే తెలంగాణ చరిత్రలో సోనియా గాంధీ పేరు మొదటి పేజీలో ఉంటుందని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదం లో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ మృతి

మెదక్, నర్సాపూర్‌లోని సంగారెడ్డి మార్గంలో శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మెదక్‌లో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తాహెర్ సాహెబ్.. కుమారుడితో కలిసి క్లాసిక్ గార్డెన్‌లో విందుకు హాజరై బైక్‌పై తిరిగి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు.

మనోగతం.. ఆవిష్కృతం.. 'బిలాంగింగ్'పై ఎంపీ శశిథరూర్ కామెంట్



న్యూఢిల్లీ,దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్ ఏ జర్నీ ఆఫ్ లవ్' పై ఎంపీ శశిథరూర్ తాజాగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ పుస్తకం రాజకీయాలకు ఆవల ఓ వ్యక్తి మనసులోని మరో కోణాన్ని ఆవిష్కరించిందని అన్నారు. రాజకీయ సంచలనాల కోసం పుస్తకాన్ని జల్లెడ పడుతున్న వారికి కాస్త నిరాశ తప్పదని కామెంట్ చేస్తూ జాతీయ మీడియాలో ఓ వ్యాసం రాశారు. ఈ పుస్తకం తన వ్యక్తిగత జ్ఞాపకాలకు అక్షరరూపమన్న విషయాన్ని ముందుమాటలోనే ఎంపీ సోనియా స్పష్టం చేశారని చెప్పారు. ఇందుకు తగ్గట్టుగానే సాధారణ రాజకీయ బయోగ్రఫీలకు భిన్నంగా మననును తాకేలా వున్తకం సాగిందని చెప్పారు.ఇటలీలోని ఓ టౌన్ నుంచి భారత్‌ను తన శాశ్వత నివాసం చేసుకునే స్థితివరకూ ఎదుర్కొన్నే అనేక అనుభవాలను ఎంపీ సోనియా గాంధీ పుస్తకంలో పొందుపరిచారని ఎంపీ శశిథరూర్ చెప్పారు. సోనియా గాంధీకి చిన్నతనంలో సంప్రదాయకవాది అయిన తండ్రితో గల సంక్లిష్ట బంధం, రాజీవ్ గాంధీతో పెళ్లికి ఆయన అభ్యంతరం చెప్పడం, ఆ తరువాత తన ఇంటి తలుపులు కూతురి కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయన్న తండ్రి వ్యాఖ్య వంటివన్నీ పాఠకుల మనసుల్ని తాకుతాయని శశి థరూర్ వ్యాఖ్యానించారు. రాజీవ్ గాంధీపై తనకున్న ప్రేమను పుస్తకంలో నిజాయతీతో పంచుకున్న తీరుఎంతటి కఠిన హృదయాల్ని అయినా కదిలిస్తుందని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీ రోజువారీ జీవితానికి అలవాటు పడే సమయంలో ఎదురైన అనుభవాలను సోనియా తన పుసక్తంలో కళ్లకు కట్టినట్టు వివరించారని చెప్పారు.తన కుటుంబ జీవితానికి సంబంధించి ఇంతవరకూ బయటి ప్రపంచానికి తెలియని ఎన్నో విషయాలను మనసుకు హత్తుకునేలా పంచుకున్నారని శశి థరూర్ చెప్పారు. తమ కుటుంబానికి పెద్దదిక్కుగా, సంరక్షకురాలిగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీకున్న మరో కోణాన్ని కూడా పరిచయం చేశారని చెప్పారు. తొలి సంతానం కొద్ది కాలంలోనే మరణించిన వైనం తనను, రాజీవ్ గాంధీని ఎంతగా కలిచివేసిందో కళ్లకు కట్టినట్టు సోనియా వివరించారని శశి థరూర్ చెప్పారు. గెలుపోటముల రాజకీయ ప్రపంచానికి భిన్నంగా తన జీవితంలోని ఓ కొత్త కోణాన్ని చూపించారని శశి థరూర్ చెప్పారు. అదే సమయంలో తన ప్రైవేసీకి ఎంతటి ప్రాధాన్యం ఇచ్చేది కూడా సోనియా స్పష్టంగా చెప్పారని అన్నారు.రాజకీయ అంశాలు కూడా ఈ పుస్తకంలో అనివార్యంగా తొంగి చూశాయని ఎంపీ శశిథరూర్ అభిప్రాయపడ్డారు. 1975 ఎమర్జెన్సీ ఓ మిస్టేక్ అని సోనియా పుస్తకంలో చెప్పారని శశిథరూర్ అన్నారు. అయినప్పటికీ ఇందిరా గాంధీ ఓ ప్రజాస్వామికవాది అని కూడా స్పష్టం చేశారు. మేనకా గాంధీతో ఎడం పెరగడం వంటి అనేక విషయాలను పంచుకున్నారని చెప్పారు. రాజకీయాలకు దూరంగా ఉండాలనుకున్న తనకు భగవద్గీత చదివాక బాధ్యతపై

గిగ్ వర్కర్ల సంక్షేమ పథకం ప్రారంభం.. వేదికపై రాహుల్, రేవంత్ రెండు కీలక హామీలు!

హైదరాబాద్,గిగ్ వర్కర్ల భద్రత, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పథకాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. జయభేరి గ్రౌండ్స్ లో గిగ్ వర్కర్ల సమక్షంలో నిర్వహించిన సభలో స్కీమ్ ను అధికారికంగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్, రేవంత్ గిగ్ వర్కర్లను ఉద్దేశించి మాట్లాడారు. గిగ్ వర్కర్లకు న్యాయం చేస్తామని.. వారి కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.వేదికపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నెహ్రూ జయంతి సందర్భంగా గిగ్ వర్కర్ల స్కీమ్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పథకం ద్వారా గిగ్ వర్కర్లకు రూ.5 లక్షల జీవిత బీమా అమలు చేయనున్నట్లు సీఎం స్పష్టం చేశారు. అదే సమయంలో ఆరోగ్య శ్రీ కింద రూ.10 లక్షల వరకూ ఆరోగ్య భద్రతను కల్పిస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి.. వారికి గుర్తింపు కార్డులు అందిస్తామన్నారు.గిగ్ వర్కర్లు ఎంతో కష్టపడుతున్నప్పటికీ వారికి చట్టబద్దమైన ఆదాయం, భద్రత లభించడం లేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. రోజంతా పనిచేసినా ఫ్యామిలీని పోషించేందుకు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆ దిశగా చర్యలు సైతం తీసుకుంటుందని భరోసా కల్పించారు. మాట ఇస్తే ఎన్ని కష్టాలు ఎదురైనా నిలబెట్టుకునే నిబద్ధత తమదని సీఎం దీమా వ్యక్తం చేశారు.మరోవైపు రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మరో కీలక హామీని గిగ్ వర్కర్లకు ఇచ్చారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా విశ్రాంత భవనాలు నిర్మిస్తామని ప్రకటించారు. అందులో



ఉచిత వైఫై సదుపాయం కూడా కల్పిస్తామని పేర్కొన్నారు. గతంలో గిగ్ వర్కర్లతో భేటీ అయిన సందర్భంలో పలు సమస్యలను వారు తనతో పంచుకున్నట్లు రాహుల్ గుర్తుచేసుకున్నారు. ఆ రోజుల్లోనే వారి సంక్షేమం గురించి హామీ ఇచ్చానని.. ఇవాళ దాన్ని నిలబెట్టుకోవడం చాలా సంతోషకరమని వ్యాఖ్యానించారు.గిగ్ వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం రూ.5 లక్షల ప్రమాద బీమా, రూ.10 లక్షల ఆరోగ్య బీమా అందిస్తుందని రాహుల్ పునరుద్ఘటించారు. అంతేకాకుండా ప్రతీ డెలివరీలో ఒక శాతం నగదును గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. గిగ్ వర్కర్ల బోర్డు ద్వారా ఆ డబ్బును బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. గిగ్ వర్కర్ల శ్రమను దోచుకునేలా, కంపెనీలకు ఉపయోగపడేలా ప్రస్తుతం కేంద్రం నిబంధనలు ఉన్నాయని రాహుల్ ధ్వజమెత్తారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తిగా అండగా ఉంటామని మరోమారు రాహుల్ వెల్లడించారు.

నెహ్రూ వేసిన అభివృద్ధి పునాదులే నేటి ప్రగతికి బాటలు

సంగారెడ్డి : స్వాతంత్ర్యం అనంతరం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానేత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కొనియాడారు. నెహ్రూ ప్రధానిగా దేశంలో నాటిన అభివృద్ధి విత్తనాలే నేడు మహావృక్షాలుగా ఎదిగి ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు.నెహ్రూ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ జంక్షన్ వద్ద శనివారం నిర్వహించిన వేడుకల్లో జగ్గారెడ్డి, టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అన్ని రంగాల అభివృద్ధికి కృషి

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో వ్యవసాయం, పరిశ్రమలు, విద్యారంగాల అభివృద్ధికి నెహ్రూ విశేష కృషి చేశారని తెలిపారు. నాగార్జునసాగర్ వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, ఐఐటీలు, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల ఏర్పాటుతో దేశ ప్రగతికి బాటలు వేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియకు పునాదులు వేసి, శాసన, న్యాయ వ్యవస్థల పటిష్ఠతకు కృషి చేశారని అన్నారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ బలహీన వర్గాలకు అండగా నిలిచే పాలన అందించారని కొనియాడారు.నెహ్రూ తర్వాత ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రులుగా దేశాభివృద్ధికి విశేష సేవలందించారని గుర్తుచేశారు. సోనియాగాంధీకి రెండుసార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పటికీ ఆ పదవిని స్వీకరించకుండా దేశసేవకే ప్రాధాన్యమిచ్చారని పేర్కొన్నారు.



సంపాదకీయం

ఆదివారం 15-11-2026

నాయకుడు బాధ్యత మరిస్తే పతనమే

గ్రాఫిక్ చిప్ కంపెనీగా మొదలైన 'ఎన్‌విడియా'ను ఏఐ విప్లవానికి చోదకశక్తిగా తీర్చిదిద్దారు జెన్సన్ హువాంగ్. ఆయన దార్శనికత, సాహసోపేత నిర్ణయాలు, సమర్థ కార్యాచరణ ఆ సంస్థను అత్యున్నత శిఖరానికి చేర్చాయి. కానీ, తన వ్యక్తిగత ప్రవర్తనలో లోపాల గురించిన వార్తలు, వాటివల్ల అమెరికా జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతుందనే ఆందోళనల మధ్య హువాంగ్ ఎన్‌విడియా సీఈవో పదవికి రాజీనామా చేశారు. వివాహేతర సంబంధం గురించి అంగీకరించి, తన కుటుంబానికీ ఉద్యోగులకూ వాటాదారులకూ క్షమాపణలు చెప్పారు. చైనా గూఢచారి సంస్థలతో హువాంగ్‌కు సంబంధాలు ఉన్నట్లు వస్తున్న ఆరోపణలు ఇంకా నిరూపితం కాలేదు. ఏదిఏమైనా ఒక నాయకుడి వ్యక్తిగత ప్రవర్తన మొత్తం సంస్థకు నష్టం చేస్తుందనేందుకు హువాంగ్ ఉదంతమే తాజా ఉదాహరణ.ఆధునిక కాలంలో కంపెనీ 'సీఈవో' ప్రైవేట్ జీవితం ఆయన వ్యక్తిగత విషయమని కొందరు వాదిస్తారు. నేను దీనితో విభేదిస్తున్నాను. ఇతరుల వ్యక్తిగత ఎంపికలపై తీర్పు చెప్పడంలేదు కానీ, ఇక్కడ అసలు సమస్య అధికారానికి సంబంధించినది. ఎవరికి పదోన్నతి ఇవ్వాలి, ఎవరికి నిధులు సమకూర్చాలి, ఎవరి సమస్యను వినాలనేది సీఈవో నిర్ణయిస్తారు. అలాంటి వ్యక్తి తన కింద పనిచేసేవారితో, పరస్పర అంగీకారంతోనే సంబంధం పెట్టుకున్నా... అందులో పక్షపాతం, ఒత్తిడి, ప్రయోజనాల సంఘర్షణ వంటి అంశాలు ఇమిడి ఉంటాయని మర్చిపోకూడదు. ఎన్‌విడియాకు చెందిన ఒక అధికారితో హువాంగ్‌కు సంబంధమున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటువంటి బంధం కార్యాలయంలో ప్రవర్తనకు సంబంధించిన సమస్యగా మారుతుంది. సీఈవోకు తన కంపెనీ గురించి అత్యంత కీలకమైన, ఆంతరంగిక విషయాలు తెలిసి ఉంటాయి. అలాంటి వ్యక్తి రహస్య సంబంధాలలో చిక్కుకుంటే రకరకాల ఒత్తిళ్లకు లొంగిపోయే ప్రమాదముంది. పదవి ఎంత ఉన్నతమైనదైతే, బాధ్యత అంత ఎక్కువగా ఉంటుందని గమనించాలి.

ఎంతోమంది జీవితాలపై ప్రభావం

జె.ఎ.చౌదరి సహ-స్థాపకుడిగా ఉన్న పోర్టల్‌ప్లేయర్‌ను 2007లో కొనుగోలు చేయడం ద్వారా ఎన్‌విడియా మూలాలు హైదరాబాద్‌కూ విస్తరించాయి. హువాంగ్ రహస్య బంధం బయటపడటంతో ఆ కంపెనీ షేర్లు భారీగా పతనమయ్యాయి. దీనికి ఆయన ఒక్కరే కారణం కాకపోయినా, షేర్ల విలువ పడిపోవడం పెన్షన్ ఫండ్లకు, చిన్న పెట్టుబడిదారులు, ఉద్యోగులు, సరఫరాదారులు, కస్టమర్లకు తీవ్ర అనిశ్చితిని తెచ్చిపెట్టింది. ఎన్‌విడియాలో తమ వృత్తిజీవితాలను నిర్మించుకున్న ఇంజినీర్లు, ఇండెక్స్ ఫండ్లలో తమ పొదుపు మొత్తాలను దాచుకున్న కుటుంబాలు, ఎన్‌విడియా చిప్స్‌పై ఆధారపడ్డ వ్యాపారులు తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. ఇది కొత్తకథ కాదు. జర్మనీలో ఫోక్స్ వ్యాగన్ ఉద్గారాల కుంభకోణం, అమెరికాలో వెల్స్‌ఫార్గో బ్యాంకు అనధికార ఖాతాల వ్యవహారం, భారతదేశంలో సత్యం కంప్యూటర్స్ తప్పుడు ఖాతాల ఉదంతం ఇందుకు నిదర్శనాలు. కంపెనీలు సాధించే అద్భుత ఫలితాలు కొంతకాలం వాటి లోపాలను మరుగుపరచగలవు. సరైన రిస్క్ మేనేజ్‌మెంట్ లేకుండా ఎడాపెడా విస్తరించిన సిలికాన్ వ్యాలీ బ్యాంక్ 2023లో కుప్పకూలడం, ఉద్దేశపూర్వకంగా మోసం చేయకపోయినా నిర్వహణలో వైఫల్యాలు సంభవిస్తాయని నిరూపించింది.కంపెనీకి ఉన్న ఒక బలం పదేపదే విజయాన్ని అందిస్తున్నప్పుడు, అది ఒక మూస సూత్రంగా మారిపోతుంది. కొంతకాలానికి ఆ సూత్రం విజయాన్ని తెచ్చిపెట్టలేకపోవచ్చు. అసాధారణ విజయాలను సాధించే కంపెనీని నిర్మించిన వ్యవస్థాపకుడు తన నిర్ణయాలే కంపెనీని శిఖరాగ్రానికి చేర్చాయని భావిస్తాడు. బాధ్యతలను ఇతరులకు అప్పగించడానికి ససేమిరా అంటాడు. దాంతో కింది అధికారులు చిన్నదానికీ, పెద్దదానికీ అతని నిర్ణయం కోసం వేచి ఉండటానికి అలవాటుపడతారు. దాంతో తాను తిరుగులేని మనిషినన్న ధీమా ఆ వ్యవస్థాపకుడిలో కలుగుతుంది. ఎన్‌విడియాలో 60 మందికి పైగా ఎగ్జిక్యూటివ్‌లు ప్రతి విషయానికీ నేరుగా తనను సంప్రదించే పద్ధతిని హువాంగ్ కొనసాగించారు. తన తర్వాత ఎవరు అనే వారసత్వ ప్రణాళిక ఏర్పడకుండా ఆయన నిరోధించారని, తాజా సంక్షోభం వరకు ఎన్‌విడియా బోర్డుకు ఛైర్మనే లేరని తెలుస్తోంది. హువాంగ్ అసాధారణ పనితీరు ఎన్‌విడియాను ప్రపంచంలోనే మేటి సంస్థగా నిలబెట్టిన మాట నిజం. కానీ, ఆయన లేనిదే బండి నడవదన్న పరిస్థితి నెలకొనడం కంపెనీకీ, దాని భవిష్యత్తుకూ మంచిది కాదు. ఒకే వ్యక్తి నిర్ణయాలపై సంస్థ అతిగా ఆధారపడినప్పుడు వారసత్వం, బాధ్యతల బదలాయింపు, స్వతంత్ర పర్యవేక్షణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం ఎంతో అవసరం.

భారతీయ వ్యవస్థాపకులకు...

విజయ సాధకుడైన నాయకుడు పదేపదే ప్రోత్సహించే, సహించే అంశాలే 'సంస్థకు డీఎన్ఏ'గా మారతాయి. ఇక్కడ జ్ఞానానికీ, విచక్షణకూ మధ్య తేడాను భగవద్గీత వివరించింది. సాంకేతికపరమైన జ్ఞానం అవకాశాలను గుర్తిస్తుంది. ఏం చేయాలి, ఏం చేయకూడదు అనేది మన విచక్షణ నిర్ణయిస్తుంది. తెలివైన నాయకులు తమ పరిమితులను గుర్తించి, ఉదాత్తమైన లక్ష్యంతో ముందుకు సాగుతారు. సంస్థను రక్షించడానికి అవసరమైతే తమ అధికారాన్ని వదులుకుని, ఇతరులు నాయకత్వం వహించడానికి అంగీకరిస్తారు. బోర్డులు, వ్యవస్థాపకులు చేయాల్సింది- అధికార స్థానాల్లో ఉన్నవారు జవాబుదారీగా ఉండేలా చూడటమే. ఇబ్బందికరమైన సమాచారాన్ని నిర్ణయాధికారంగలవారికి చేరేలా చూడాలి. హువాంగ్ ఉదంతంతో ఎన్‌విడియా బోర్డు ఇప్పుడు తొలి ఛైర్మన్‌ను నియమించింది. ప్రపంచస్థాయి కంపెనీలను నిర్మిస్తున్న భారతీయ వ్యవస్థాపకులకు ఇది ముఖ్యమైన పాఠం కావాలి. స్వతంత్ర బోర్డులు, విశ్వసనీయ వారసులు, నిర్భయంగా అభిప్రాయాలను చెప్పగలిగే సంస్కృతిని వారు నిర్మించాలి. నాయకుడి బాధ్యత వ్యక్తిగత ప్రవర్తనకు మించినది, అది సంస్థ భవిష్యత్తుకూ విస్తరిస్తుంది. తప్పులకు మూల్యం చెల్లించేది నాయకుడు ఒక్కడే కాదు- ఉద్యోగులు, పెట్టుబడిదారులు, సమాజం కూడా. తెలివైన వ్యవస్థాపకుడు తన నిష్క్రమణ తరవాత కూడా విలువను సృష్టిస్తూ, సరైన నిర్ణయాలు తీసుకోగల సంస్థను నిర్మిస్తాడు.

పన్నుల నుంచి పర్మిషన్‌ల వరకు.. హైదరాబాద్‌లో మారేదేంటి?

హైదరాబాద్,మీ ఇంటి ప్రాపర్టీ ట్యాక్స్ కట్టాలంటే ఒక ఆఫీస్.. బిల్డింగ్ పర్మిషన్ కావాలంటే మరో ఆఫీస్.. వాటర్ కనెక్షన్ సమస్య వస్తే ఇంకో డిపార్ట్‌మెంట్.. ఒక చిన్న పని కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. ఇకపై ఈ కష్టాలకు చెక్ పడబోతోందా? హైదరాబాద్‌లో ఇల్లు ఉన్నవాళ్లకు, కొత్తగా ఇల్లు కట్టాలనుకునేవాళ్లకు, వ్యాపారాలు నిర్వహించేవాళ్లకు ఒక కీలకమైన మార్పు రాబోతోంది. దాదాపు 70 ఏళ్ల చరిత్ర ఉన్న GHMC చట్టం స్థానంలోకి ఇప్పుడు కొత్త చట్టం వచ్చింది. అదే కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ యాక్ట్.. సింపుల్‌గా క్యూర్ యాక్ట్. అసలు ఈ చట్టం ఎందుకు తీసుకొచ్చారు? దీని వల్ల సామాన్యులకు కలిగే ప్రయోజనాలేంటి? ప్రాపర్టీ ట్యాక్స్ పెరుగుతుందా? బిల్డింగ్ పర్మిషన్లు వేగంగా వస్తాయా?

ఈ చట్టం ఎందుకు?

ముందుగా ఈ చట్టం ఎందుకు అవసరమో తెలుసుకుందాం. 1955లో GHMC చట్టం వచ్చినప్పుడు హైదరాబాద్ జనాభా దాదాపు 15 లక్షలు. కానీ ఇప్పుడు నగరం విస్తరించింది. జనాభా కోటి 30 లక్షల వరకు చేరింది. ట్రాఫిక్ సమస్యలు, వరదలు, కాలుష్యం, నీటి కొరత, చెరువుల ఆక్రమణలు.. ఇలా టైమ్ మారుతున్న కొద్దీ.. భాగ్యనగరం ఎదుర్కొంటున్న సమస్యలు కూడా పెరిగాయి. అందుకే మూడు మున్సిపల్ కార్పొరేషన్లను ఒకే పాలనా వ్యవస్థ కిందకు తీసుకొచ్చారు. అవే Greater Hyderabad, Cyberabad, Malkajgiri మున్సిపల్ కార్పొరేషన్లు. అంటే మూడు కార్పొరేషన్లు తమ పరిధిలో స్థానిక సేవలు అందిస్తూనే, మొత్తం నగరానికి సంబంధించిన కీలక నిర్ణయాలు, అభివృద్ధి పనులు ఒకే సమన్వయ వ్యవస్థ కింద సాగాలన్నది ఈ చట్టం లక్ష్యం.

ఏమిటీ ఈ క్యాపిటల్ వాల్యూ సిస్టమ్?

ఇప్పుడు కామన్ మ్యాన్ విషయానికి వద్దాం. మొదటిది... మీ ఇంటి ప్రాపర్టీ ట్యాక్స్. ఇప్పటివరకు ఇంటి అద్దె విలువ ఆధారంగా ప్రాపర్టీ ట్యాక్స్ లెక్కించేవారు. దీన్నే యాన్యువల్ రెంటల్ వాల్యూ సిస్టమ్ అంటారు. కానీ కొత్త CURE చట్టంలో క్యాపిటల్ వాల్యూ సిస్టమ్ తీసుకొచ్చారు. అంటే మీ ఇంటికి లేదా స్థలానికి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్ నిర్ణయించిన గైడ్‌లైన్ విలువ ఆధారంగా పన్ను లెక్కిస్తారు. రెసిడెన్షియల్ ప్రాపర్టీలకు సంవత్సరానికి 0.10 శాతం నుంచి 0.50 శాతం వరకు, కమర్షియల్ లేదా నాన్-రెసిడెన్షియల్ ప్రాపర్టీలకు 0.20 శాతం నుంచి 2 శాతం వరకు పన్ను రేట్లు ప్రతిపాదించారు. ప్రస్తుతం మధ్యంతరంగా రెసిడెన్షియల్ ప్రాపర్టీలకు 0.15 శాతం, నాన్-రెసిడెన్షియల్ ప్రాపర్టీలకు 0.75 శాతం రేట్లు వర్తిస్తాయి.

ప్రాపర్టీ ట్యాక్స్ భారీగా పెరిగిపోతుందా?

అయితే ఇక్కడ చాలామందికి ఒక భయం ఉంది. కొత్త చట్టం వస్తోంది కాబట్టి ప్రాపర్టీ ట్యాక్స్ భారీగా పెరిగిపోతుందా? అని. కానీ అందరికీ ఒకేసారి భారీ భారం పడకుండా ప్రభుత్వం 10 శాతం పరిమితి పెట్టింది. ఫర్ ఎగ్జాంపుల్ మీరు ప్రస్తుతం సంవత్సరానికి 10 వేల రూపాయల ప్రాపర్టీ ట్యాక్స్ కడుతున్నారనుకుందాం. కొత్త లెక్కల ప్రకారం అది 16 వేల రూపాయలు కావాలి. కానీ ఒకేసారి ఇలా కట్టించుకోరు. మొదటి ఏడాది మీరు కట్టాల్సింది 11 వేల రూపాయలే. రెండో ఏడాది గరిష్ఠంగా 12,100 రూపాయలు. ఆ తర్వాత కూడా పాత పన్నుతో పోలిస్తే ఏటా గరిష్ఠంగా 10 శాతం చొప్పున పెరుగుతుంది. కొత్త పన్ను మొత్తానికి చేరేవరకు ఈ విధానం కొనసాగుతుంది. అంటే ప్రతీ ఇంటికీ ఏటా 10 శాతం పన్ను పెరుగుతుందని కాదు. కొత్త లెక్కల ప్రకారం ఎంత పెరగాల్సి ఉందన్నదానిపై ఆధారపడి ఉంటుంది. ఈ కొత్త చట్టం ప్రకారం అక్రమ నిర్మాణాల విషయంలో మాత్రం కఠినంగా వ్యవహరించనున్నారు. ప్రాపర్టీ ట్యాక్స్‌పై 300 శాతం వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అంతేకాదు జరిమానా కట్టినంత మాత్రాన అక్రమ నిర్మాణం క్రమబద్ధీకరణ అయినట్లు కాదు.

ఎప్పటి నుంచి అమలు?

ఈ కొత్త పన్ను విధానం ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది అంటే.. కొత్తగా నిర్మించిన, ఇప్పటివరకు పన్ను అసెస్‌మెంట్ జరగని ఇళ్లకు Capital ఖుశ్రీబవ ూఎర్‌వఎ ఇప్పటికే వర్తిస్తోంది. కానీ పాత ఇళ్లకు మాత్రం 2027 ఏప్రిల్ 1 నుంచి అంటే 2027-28 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త విధానం వర్తిస్తుంది.

వేగంగా బిల్డింగ్ పర్మిషన్లు

ఇల్లు కట్టాలనుకునేవాళ్లకు బిల్డింగ్ పర్మిషన్ కోసం ఎదురుచూడటం ఎంత పెద్ద సమస్యో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సమస్యను తగ్గించేందుకు కొత్త చట్టంలో టైమ్‌లైన్స్ తీసుకొచ్చారు. 500 చదరపు మీటర్ల వరకు స్థలం ఉండి, 10 మీటర్ల వరకు ఎత్తులో నిర్మించే సాధారణ రెసిడెన్షియల్ బిల్డింగ్స్‌కు 15 రోజుల్లో అనుమతుల ప్రక్రియ పూర్తి చేయాలనే టార్గెట్ ఉంది. పెద్ద రెసిడెన్షియల్ ప్రాజెక్టులు, అన్ని నాన్-రెసిడెన్షియల్ ప్రాజెక్టులకు 21 రోజుల గడువు పెట్టారు.



డీమెడ్ అప్రూవల్ తప్పనిసరి

ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ రూల్ కూడా ఉంది. అదే Deemed Approval. అంటే నిబంధనలకు అనుగుణంగా ఉన్న అప్లికేషన్‌ను సంబంధిత అధికారులు నిర్ణీత సమయంలో ప్రాసెస్ చేయకపోతే, కొన్ని షరతులకు లోబడి అనుమతి వచ్చినట్లుగా పరిగణించే అవకాశం ఉంటుంది. అయితే ఇది అన్ని భవనాలకూ వర్తించదు. చెరువుల బఫర్ జోన్లలో నిర్మాణాలు, హై రైజ్ బిల్డింగ్స్, ఫైర్ సర్వీసెస్, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ వంటి సంస్థల నుంచి NOCలు అవసరమయ్యే ప్రాజెక్టులకు ఈ వెసులుబాటు ఉండదు. కాబట్టి 15 లేదా 21 రోజులు దాటితే చాలు, అనుమతి వచ్చేసినట్లే అని ఎవరూ భావించవద్దు. ఈ అప్లికేషన్ ప్రక్రియను బిల్డ్ నౌ తెలంగాణ పోర్టల్ ద్వారా మెయింటేన్ చేస్తారు.

అన్ని బిల్లులూ ఒకే చోటికి..

ఇది నిజంగా అమల్లోకి వస్తే హైదరాబాద్ ప్రజలకు పెద్ద ఊరట దక్కినట్టే. ఇప్పటివరకు ప్రాపర్టీ ట్యాక్స్ ఒకచోట, వాటర్ బిల్ మరోచోట, సీవరేజ్ ఛార్జీలు ఇంకోచోట చెల్లిస్తున్నారు. దీనికి పరిష్కారంగా CURE-1 పేరుతో ఒకే కన్సాలిడేటెడ్ సివిక్ బిల్ తీసుకురావాలని చట్టం ప్రతిపాదిస్తోంది. అంటే ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ఛార్జీలు, సీవరేజ్ ఛార్జీలు, శానిటేషన్ బకాయిలు ఒకే బిల్లులో కనిపించేలా చేయాలన్నది లక్ష్యం. ప్రతి ప్రాపర్టీకి ఇంటిగ్రేటెడ్ ప్రాపర్టీ ఐడెంటిటీ కోడ్ అంటే IPIC కూడా ఇవ్వనున్నారు. దీంతో ఇంటి ఓనర్ వివరాలు, ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ కనెక్షన్, సీవరేజ్ రికార్డులు ఒకే ఐడీతో లింక్ అవుతాయి. అయితే CURE-1 యాప్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది. కానీ ఒకే కన్సాలిడేటెడ్ బిల్లింగ్ సిస్టమ్, పూర్తి ప్రాపర్టీ రికార్డుల లింక్ ఇంకా పూర్తికావాల్సి ఉంది. ఇక ఇంటి రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత మున్సిపల్ రికార్డుల్లో పేరు మార్చుకోవడానికి ప్రత్యేకంగా తిరగాల్సిన అవసరం తగ్గించేందుకు ఆటోమేటిక్ ప్రాపర్టీ మ్యుటేషన్ విధానాన్ని కూడా తీసుకొచ్చారు.

అన్ని శాఖలతో సమన్వయం

అన్ని బాగున్నాయి.. మరి రోడ్లు, డ్రైనేజీలు, చెత్త సమస్యలు వస్తే ఎవరిని అడగాలి అనే క్వశ్చన్ మీకు రావొచ్చు. ఇక్కడే ఈ చట్టంలోని మరో కీలకమైన మార్పు ఉంది. మూడు కార్పొరేషన్లతో పాటు వాటర్ బోర్డు, ఎలక్ట్రిసిటీ, పోలీస్, మెట్రో, RTC, HMDA, HYDRAA వంటి సంస్థల మధ్య కోఆర్డినేషన్ కోసం జఖ=ఱు ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ కనీసం మూడు నెలలకు ఒకసారి సమావేశమై నగర సమస్యలు, అభివృద్ధి పనులు, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని సమీక్షించాలి. అంటే ఒక రోడ్డు సమస్యకు ఒక శాఖ, డ్రైనేజీ సమస్యకు మరో శాఖ అని తప్పించుకునే పరిస్థితి ఉండకూడదు అనేది టార్గెట్.

ఈ నిర్ణయాలు తీసుకొనేది ఎవరు?మరి ఇంత పెద్ద వ్యవస్థలో కీలక నిర్ణయాలు తీసుకునేది ఎవరు అంటే.. సీఎం అధ్యక్షతన అపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్ నగరానికి సంబంధించిన ప్రధాన విధాన నిర్ణయాలు తీసుకుంటుంది. ఎగ్జిక్యూటివ్ కమిటీ వాటి అమలును కో ఆర్డినేట్ చేస్తుంది. మొత్తంగా చూస్తే జఖ=ఱు ూఖ్ హైదరాబాద్ అడ్మినిస్ట్రేషన్‌ను కొత్త దిశలోకి తీసుకెళ్లే ప్రయత్నం అని చెప్పొచ్చు.అయితే చట్టం తీసుకురావడం ఒక ఎత్తు. దానిని పక్కాగా ఇంప్లిమెంట్ చేయడం మరో ఎత్తు. హైదరాబాద్ ప్రజలకు నిజంగా కావాల్సింది కొత్త చట్టం మాత్రమే కాదు.. ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేని పాలన. మరి CURE ఆ మార్పును తీసుకొస్తుందా? లేదా? అనేది కొన్ని రోజుల్లో తేలనుంది.

భారత్ సమ్మిట్ చుట్టూ రాజకీయాలు



హైదరాబాద్ ,తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా జరగుతున్న ప్రతిష్టాత్మక అంతర్జాతీయ భారత్ సమ్మిట్ చుట్టూ ఇప్పుడు జాతీయ స్థాయిలో రాజకీయ చర్చ ప్రారంభమైంది. ఒకవైపు రాష్ట్రానికి అంతర్జాతీయ పారిశ్రామిక ప్రగతిని, సాంకేతిక పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వ యంత్రాంగం కార్యక్రమ ఏర్పాట్లను ముమ్మరం చేస్తోంది. అయితే, ఈ వేదికపై సీనియర్ కాంగ్రెస్ నేతలు చేసిన సంచలన వ్యాఖ్యలు, ఏఐసీసీ అగ్రనేతల భాగస్వామ్యం చూస్తుంటే.. ఇది కేవలం పారిశ్రామిక సదస్సా లేక కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత ప్రచార వేదికనా అనే ప్రశ్నలు దౌత్య, రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.వివాదానికి ప్రధాన బీజం ఏఐసీసీ వేదికగా సీనియర్ నేత, మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షిద్ చేసిన తాజా వ్యాఖ్యలే కారణం. స్విట్జర్లాండ్‌లోని దావోస్ సదస్సు తరహాలో హైదరాబాద్‌ను ఒక శాశ్వత అంతర్జాతీయ మేధో కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెబుతూనే.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విదేశాంగ ధోరణులను ఆయన పరోక్షంగా ప్రశ్నించారు. నెహ్రూ అలీన విధానం, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు రూపకల్పన చేసిన రాజనీతి సిద్ధాంతాలతో పాటు భవిష్యత్ ప్రపంచానికి రాహుల్ గాంధీ అందించే నూతన అంతర్జాతీయ దృక్పథాన్ని ప్రపంచ ప్రతినిధుల ముందుంచే వేదికగా దీనిని నిర్వహిస్తున్నామని ప్రకటించడం ద్వారా ఈ సదస్సు చుట్టూ రాజకీయ సమీకరణాలు వేడెక్కాయి.లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వయంగా విచ్చేస్తుండటంతో పాటు శామ్ పిట్రోడా, శశి థరూర్, గుర్దీప్ సప్పల్ వంటి కాంగ్రెస్ రంగాధిపతులు ఈ కార్యక్రమ రూపకల్పనలో ప్రధాన భూమిక పోషించడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా 70కి పైగా దేశాల నుంచి విచ్చేస్తున్న దాదాపు 1,000 మంది ప్రతినిధులతో భౌగోళిక రాజకీయాలు, ప్రగతిశీల భావజాలం, ప్రజాస్వామ్య సూత్రాలపై చర్చలు జరపనున్నట్లు ప్రకటించారు. ఒక ప్రభుత్వ అధికారిక యంత్రాంగం, నిధులతో నడిచే సదస్సులో పార్టీ సిద్ధాంతాలకు, భావి రాజకీయ వ్యూహాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసమనే డిబేట్ ప్రారంభమైంది.ఈ పరిణామాలపై విపక్ష బీజేపీ అత్యంత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతోంది. తెలంగాణ ప్రజల పన్నుల సొమ్మును, ప్రభుత్వ యంత్రాంగాన్ని రాహుల్ గాంధీ అంతర్జాతీయ ఇమేజ్ బిల్డింగ్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఎన్డీయే నేతలు ఆరోపిస్తున్నారు. నిజమైన పెట్టుబడుల సదస్సు అయితే ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలు, పరిశ్రమల ఒప్పందాలు కేంద్రంగా చర్చలు జరగాలని, అలాకాకుండా నెహ్రూ విదేశాంగ విధానం గురించి ప్రభుత్వ ఖర్చుతో సమావేశాలు పెట్టడమేంటని విపక్షాలు నిలదీస్తున్నాయి. రాష్ట్ర నిరుద్యోగులు, రైతుల ప్రయోజనాలను పక్కనబెట్టి పార్టీ ప్రచారానికి వేదికగా మార్చడాన్ని తాము అంగీకరించబోమని హెచ్చరిస్తున్నాయి.మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విమర్శలను ఏమాత్రం ఒప్పుకోవడం లేదు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ వివాదంపై స్పందిస్తూ.. రాబోయే డిసెంబర్‌లో జరగబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు ఈ భారత్ సమ్మిట్ ఒక బలమైన వైజ్ఞానిక, విజ్ఞాన భూమికగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. కేవలం ఫ్యాక్టరీలు, పారిశ్రామిక నిధులే కాకుండా ప్రపంచ స్థాయి విధాన నిర్ణేతలు, సాంకేతిక నిపుణులు హైదరాబాద్ వేదికగా ఆలోచనలు పంచుకోవడం వల్ల తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ప్రపంచపటంలో మరింత పెరుగుతుందని, దీనిని రాజకీయ కోణంలో చూడకూడదని ప్రభుత్వం వాదిస్తోంది. ఈ పరిణామాన్ని పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌తో పోల్చి చూస్తే ఆసక్తికరమైన తేడాలు కనిపిస్తాయి. విశాఖపట్నంలో నవంబర్ 12-13 తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు సంపూర్ణంగా పారిశ్రామిక రంగాలు, ఒప్పందాల చుట్టూనే సాగుతుండగా.. హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్ మాత్రం ఆర్థిక అంశాలతో పాటు రాజకీయ, సామాజిక-రాజనీతి చర్చలకు వేదికగా మారుతోంది. అంతర్జాతీయ వేదికలపై నూతన ఆలోచనలు, పాలసీలపై చర్చలు జరగడం ఏ నగరానికైనా మైలేజ్ ఇచ్చే అంశమే. అయితే, పారిశ్రామిక ప్రగతి, ఉద్యోగ కల్పన అనే ప్రాథమిక లక్ష్యాలు నెరవేరినప్పుడే ప్రభుత్వ నిధులతో నిర్వహించే ఇటువంటి గ్లోబల్ సదస్సులకు నిజమైన సార్థకత చేకూరుతుందని అంటున్నారు.

తెలుగు ప్రజలతో 'ఇందిరమ్మ' అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సోనియా గాంధీ

న్యూఢిల్లీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ, తెలుగు ప్రజలతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని తన తాజా ఆత్మకథలో గుర్తుచేసుకున్నారు. తనకంటూ ఒక గుర్తింపు రాకముందు, రాజీవ్ గాంధీ భార్యగా కంటే కూడా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కోడలిగానే తెలుగు ప్రజలు తనను ఎంతగానో ఆదరించారని ఆమె వివరించారు. ఇటీవల ప్రచురితమైన "బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్" అనే తన జ్ఞాపకాల పుస్తకంలో ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు.2004లో జన సంపర్క్ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించినప్పటి అనుభవాలను ఆమె పంచుకున్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌ను సందర్శించిన అనంతరం విజయవాడకు ప్రయాణిస్తుండగా, మార్గమధ్యంలో 'ఇందిరమ్మ'కు మద్దతుగా నినాదాలు వినిపించాయని తెలిపారు. ఈ ప్రయాణంలో రోడ్డు పక్కన నిల్చున్న లంబాడీ (బంజారా) మహిళల బృందం తన దృష్టిని ఆకర్షించిందని సోనియా పేర్కొన్నారు. వారి సాంప్రదాయ ఎరుపు, నీలం రంగుల లెహంగాలు, అద్దాలతో కుట్టిన ఓణీలు చూసి, తన మెహందీ వేడుక నాటి దుస్తులను గుర్తుచేసుకుని వాహనం ఆపానని చెప్పారు. ఆ మహిళలు ఆప్యాయంగా తన తలపై ఓణీ కప్పి, తమ సంప్రదాయ దుస్తులకు ఉన్న ప్రాముఖ్యతను తెలుసుకుని ఆనందంతో నాట్యం చేశారని, తనను కూడా అందులోకి లాగారని సోనియా రాశారు. 'నువ్వు ఇందిరమ్మ కోడలివి, అందుకే నీకు, కాంగ్రెస్‌కు ఓటేస్తాం' అని ఆ మహిళలు తనతో చెప్పిన మాటలు ఎప్పటికీ గుర్తుంటాయని సోనియా తెలిపారు. ఈ సంఘటన ప్రజల నాడిని అర్థం చేసుకోవడానికి, తన రాజకీయ ప్రయత్నాలను కొనసాగించడానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ పుస్తకంలో తెలుగు నేతలకు సంబంధించిన పలు పాత రాజకీయ సంఘటనలను కూడా సోనియా ప్రస్తావించారు. 1969 రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ సిండికేట్ అభ్యర్థి అయిన నీలం సంజీవరెడ్డికి వ్యతిరేకంగా ఇందిరా గాంధీ.. వీవీ గిరికి మద్దతిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆత్మప్రబోధానుసారం ఓటు వేయాలన్న పిలుపుతో గిరి విజయం సాధించిన తీరును వివరించారు. అలాగే, 1975లో అలహాబాద్ హైకోర్టు తీర్పు తర్వాత నెలకొన్న రాజకీయ సంక్షోభం సమయంలో జరిగిన పరిణామాలను కూడా ఆమె ఈ పుస్తకంలో పొందుపరిచారు.

ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోయిన మైక్రోసాఫ్ట్ సేవలు..

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా ఈమెయిల్ సర్వీస్ అయిన ఔట్‌లుక్‌తో పాటు టీమ్స్ యాప్‌లో సమస్యలు తలెత్తడంతో లక్షలాది మంది యూజర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి ఈమెయిళ్లు పంపడం, స్వీకరించడం సాధ్యపడలేదని, ఇన్‌బాక్స్‌లు లోడ్ కాలేదని అనేకమంది ఫిర్యాదు చేశారు. ఔటేజ్ ట్రాకర్ అయిన డౌన్‌డెటెక్టర్ ప్రకారం, గురువారం ఒక్కసారిగా సుమారు 1.30 లక్షల మంది యూజర్లు ఔట్‌లుక్‌లో సమస్యలు ఉన్నట్లు రిపోర్ట్ చేశారు. కేవలం ఔట్‌లుక్ మాత్రమే కాకుండా, మైక్రోసాఫ్ట్ వర్క్‌ప్లేస్ మెసేజింగ్ యాప్ 'టీమ్స్', ఏఐ అసిస్టెంట్ 'కో-పైలట్', మైక్రోసాఫ్ట్ 365 సూట్‌లోని ఇతర సేవల్లోనూ అంతరాయం ఏర్పడినట్లు వేలాది మంది

రాజస్థాన్‌లో 3 రకాల ఓటర్ల జాబితాలు..

జైపూర్, రాజస్థాన్ లో మూడు రకాల ఓటర్ల జాబితా తయారైంది. దీంతో అధికారులు తికమకపడుతున్నారు. తాజాగా 2027 స్పెషల్ సమ్మరీ రివిజన్ కింద గురువారం కొత్త ఓటర్ల జాబితాను ప్రచురించారు. ఆ జాబితా ప్రకారం రాజస్థాన్‌లో ఓటర్ల సంఖ్య 5.26 కోట్లుగా నమోదు అయ్యింది. ఇక ఈ ఏడాది ఫిబ్రవరిలోనే నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో ఆ రాష్ట్రంలో 5.15 కోట్ల ఓటర్లు ఉన్నట్లు నమోదు అయ్యింది. ఈ రెండు రకాల ఓటర్ల జాబితా మాత్రమే కాదు.. రాజస్థాన్‌లో మూడో ఓటరు లిస్టు కూడా ఉన్నది. ఆ రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఎన్నికల జాబితాలో 5.45 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఆ జాబితాను అక్టోబర్‌లో రిలీజ్ చేశారు. అయితే రాజస్థాన్‌లో మూడు రకాల ఓటర్ల జాబితా ఉండడం, ఆ మూడింటి మధ్య ఓటర్ల సంఖ్యలో తేడా ఉండడం .. అధికారులను కన్ఫ్యూజ్ చేస్తోంది. కేవలం ఏడాది వ్యవధిలోనే మూడు రకాల ఓటర్ల జాబితాను రాజస్థాన్‌లో తయారుకావడం గమనార్హం. ఎస్ఐఆర్ ప్రకారం 5.15 కోట్లు, ఎస్ఈసీ ప్రకారం 5.45 కోట్లు, ఎస్ఎస్ఆర్ డ్రాఫ్ట్‌లో 5.26 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. మూడు జాబితాల్లో వ్యత్యాసం భారీగా ఉండంతో.. ఆ తేడా ఎందుకు వచ్చిందన్న ఆందోళనలో అధికారులు ఉన్నారు.

క్రిటికల్ మినరల్స్ వేటలో భారత్ దూకుడు..!

ముంబై, క్రిటికల్ మినరల్స్.. ఇప్పుడివే ఓ దేశం అభివృద్ధిని , సైనిక సామర్థ్యానికి కొలమానమని చెప్పొచ్చు. ఎందుకంటే.. ఇవి ఎవరి గుప్పిట్లో ఉంటాయో వారిదే రాజ్యం. అందుకే.. వీటికోసం అమెరికా, చైనా పోటీ పడుతున్నాయి. ముఖ్యంగా అమెరికా అయితే.. వీటికోసం సైనిక ఘర్షణలు, చిన్నపాటి యుద్ధాలకు తెరతీస్తోంది. ఇక చైనా అయితే దశాబ్దం క్రితమే వీటి అవసరాన్ని గుర్తించి.. ఏకంగా పలుదేశాల్లో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అయితే లేటెస్టుగా ఈరంగంలోకి భారత్ సైతం ఎంటరైంది.భవిష్యత్ అవసరాలకు కీలకమైన ఖనిజాల సేకరణలో భారత్ అత్యంత చురుగ్గా వ్యవహరిస్తోంది. 2025 జనవరి నుంచి ఇప్పటివరకు భారత్ మొత్తం 15 క్రిటికల్ మినరల్స్ ఒప్పందాలపై సంతకాలు చేసి గ్లోబల్ రేసులో అగ్రగామిగా నిలిచింది. క్లైమేట్ యాక్షన్ లైవ్ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, అంతర్జాతీయంగా కీలక ఖనిజ వనరులను చేజిక్కించుకోవడంలో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానాన్ని దక్కించుకుంది.ఈ జాబితాలో 41 ఒప్పందాలతో అమెరికా మొదటి స్థానంలో ఉండగా, ఆ తర్వాత స్థానాన్ని భారత్ కైవసం చేసుకుంది. 11 ఒప్పందాలు మాత్రమే చేసుకున్న చైనా, కెనడా, సౌదీ అరేబియా, యూరోపియన్ యూనియన్ వంటి ప్రధాన దేశాలను భారత్ వెనక్కి నెట్టింది.ఎలక్ట్రిక్ వాహనాలు, ఆధునిక బ్యాటరీలు, విండ్ టర్బైన్లు, విద్యుత్ గ్రిడ్లు, సెమికండక్టర్ల తయారీకి లిథియం, కోబాల్ట్, నికెల్, గ్రాఫైట్, రాగి, అరుదైన భూ ఖనిజాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) చాలా కీలకం. దేశీయంగా వీటి లభ్యత తక్కువగా ఉండటంతో, తన స్వచ్ఛ ఇంధన లక్ష్యాలను చేరుకోవడానికి విదేశీ వనరులను సురక్షితం చేసుకోవడమే ఏకైక మార్గమని భారత్ భావిస్తోంది.ఈ లక్ష్యాల కోసం జనవరి 2025లో కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ఆమోదించింది. 2024-25 నుంచి 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు కొనసాగే ఈ కార్యక్రమం కింద ప్రభుత్వం రూ.16,300 కోట్లు కేటాయించనుంది. దీనికి అదనంగా ప్రభుత్వ రంగ సంస్థలు మరో రూ.18,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. దేశీయంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) ఆధ్వర్యంలో 1,200 అన్వేషణ ప్రాజెక్టులను చేపట్టనున్నారు. వీటితో పాటు విదేశాల్లో ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా 26, ప్రైవేట్ సంస్థల ద్వారా మరో 24 మైనింగ్ ఆస్తులను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ వ్యూహంలో భాగంగా అంతర్జాతీయ భాగస్వామ్యాలను భారత్ విస్తరిస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థ ఖనిజ్ బిదేశ్ ఇండియా లిమిటెడ్ (కబిల్) అర్జెంటీనాకు చెందిన కామ్మెన్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. కటమార్కా ప్రావిన్స్‌లోని 15,703 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఐదు లిథియం బ్లాకులను అన్వేషించేందుకు పనులు ప్రారంభించింది. అటు ఆస్ట్రేలియాతో కలిసి లిథియం, కోబాల్ట్ ఆస్తులలో ఉమ్మడి పెట్టుబడులపై భారత్ దృష్టి పెట్టింది. అలాగే జర్మనీ, నార్వేలతో కలిసి ప్రాసెసింగ్, రీసైక్లింగ్, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారాన్ని భారత్ మరింత ముందుకు తీసుకెళుతోంది.

ఏ రాష్ట్రానికి మైలేజ్....

హైదరాబాద్, తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య పారిశ్రామిక పురోగతి, గ్లోబల్ పెట్టుబడుల సాధనలో సరికొత్త ఆరోగ్యకరమైన పోటీ వాతావరణం నెలకొంది. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు దాదాపు ఒకే సమయంలో మెగా పెట్టుబడుల సదస్సులను నిర్వహిస్తుండటం కార్పొరేట్ రంగాన్ని ఆకర్షిస్తోంది. తెలంగాణలోని ఎనుముల రేవంత్ రెడ్డి సర్కార్ హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా ప్రసిద్ధ భారత్ సమ్మిట్ 2026 ను నిర్వహిస్తుండగా.. అటు ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నవంబర్ విశాఖపట్నం వేదికగా ప్రతిష్టాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సును ఎంతో వైభవంగా నిపుణులతో నిర్వహిస్తోంది. రెండు సదస్సుల లక్ష్యం ఒక్కటే?అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలను ఆకట్టుకుని వేల కోట్ల రూపాయల పెట్టుబడులను తమ వైపు తిప్పుకోవడమే.ఒకే సమయంలో ఇరు రాష్ట్రాల్లో సమ్మిట్‌లు జరగనుండటంతో సహజంగానే మీడియా, కార్పొరేట్ వర్గాల్లో పోలికలు తీవ్రమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ నిర్వహించే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు కేంద్ర హోంమంత్రి పీయూష్ గోయల్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ బహుళజాతి కంపెనీల సీఈఓలు, దౌత్యవేత్తలు హాజరవుతున్నారు. సముద్ర తీర ప్రాంతం, డెస్టనీ సిటీ ఆధారంగా విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా ప్రతిపాదించి దాదాపు రూ. 11 లక్షల కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమే లక్ష్యంగా చంద్రబాబు సర్కార్ వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు, తెలంగాణ నిర్వహించే భారత్ సమ్మిట్‌లో 70కి పైగా దేశాల నుంచి 1,000 మందికి పైగా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, గ్లోబల్ పాలసీ మేకర్స్ పాల్గొంటున్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్లోబల్ ఈక్వినీ, సాంకేతికత, ఫ్యూచర్ సిటీ కాన్సెప్ట్‌లతో గ్లోబల్ బ్రాండ్‌లను ఆకర్షించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ ఇప్పటికే పొందిన ఐటీ అండ్ ఫార్మా గ్లోబల్ అడ్వాంటేజ్‌ను మరింత ముందుకు తీసుకెళ్తూ గ్రీన్ ఎనర్జీ, ఏఐ, స్పేస్ టెక్నాలజీ విభాగాలలో వేల కోట్ల పెట్టుబడులను సాధించడమే తెలంగాణ వ్యూహంగా ఉంది.ఈ రెండు సమ్మిట్‌ల పోలికలో మౌలిక సదుపాయాలు, ఎకోసిస్టమ్స్ ప్రధాన వ్యూహాత్మక భిన్నత్వాలుగా నిలుస్తున్నాయి. తెలంగాణ తన ప్రపంచ శ్రేణి హైదరాబాద్ నగర మౌలిక వసతులు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు , వేగవంతమైన అనుమతుల వ్యవస్థలను ప్రధాన ఆయుధాలుగా ఉపయోగిస్తుంటే.. ఆంధ్రప్రదేశ్ తన విస్తారమైన సముద్ర తీరం, పోర్టు ఆధారిత రవాణా, గ్రీన్ హైడ్రోజన్, స్పేస్ టెక్నాలజీ హబ్‌లను చూపుతూ మల్టీనేషనల్స్ కంపెనీలకు ఆకర్షణీయమైన ప్రాధాన్యతలను అందిస్తోంది. కార్పొరేట్ సంస్థల కోణంలో చూస్తే, ఈ రేసు ద్వారా రెండు రాష్ట్రాలకు పెట్టుబడులు రావడం దేశానికే ప్రయోజనకరంగా మారుతోంది. అయితే ఏ రాష్ట్రం ఎంత సులభతర వాణిజ్యం , సింగిల్ విండో విధానం , స్థిరమైన నిధులు అందిస్తుందనే

జనగణనలో 'కులరహితులు' ఎక్కడ?

హైదరాబాద్, కులాల వారీగా జనాభా లెక్కలు సేకరిస్తున్నప్పుడు కులవ్యవస్థను తిరస్కరించే కులరహితులకు, మత విశ్వాసాలకు అతీతంగా జీవించే మతరహితులకు జనగణనలో చోటు ఎందుకు కల్పించడం లేదని కుల నిర్మూలన సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. 2027లో నిర్వహించనున్న జనగణనలో 'నో కాస్ట్' , 'నో రిలీజియన్' పేరుతో రెండు ప్రత్యేక కాలమ్స్ ఏర్పాటు చేసి, వారి జనాభాను కూడా అధికారికంగా నమోదు చేయాలని డిమాండ్ చేసింది.కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే కులాన్ని స్వచ్ఛందంగా తిరస్కరించే పౌరుల అస్తిత్వాన్ని విస్మరించడం సమంజసం కాదని సంఘం పేర్కొంది. కులం, మతం అనే గుర్తింపులను అంగీకరించని వారిని బలవంతంగా ఏదో ఒక కులం లేదా మతం పరిధిలో నమోదు చేయడం వ్యక్తిగత స్వేచ్ఛ, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది.

రెండేళ్లుగా పోరాటం.. హైకోర్టును ఆశ్రయం

ఈ డిమాండ్‌పై గత రెండేళ్లుగా ఉద్యమిస్తున్నామని కుల నిర్మూలన సంఘం తెలిపింది. గతేడాది ఢిల్లీకి వెళ్లిన ప్రతినిధి బృందం రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రి, రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్‌కు వినతిపత్రాలు సమర్పించిందని వెల్లడించింది. తెలంగాణలోనూ డైరెక్టర్ ఆఫ్ సెన్సస్‌కు విజ్ఞప్తి చేసినట్లు పేర్కొంది.ఈ వినతులకు స్పందించిన సంబంధిత కార్యాలయాలు జనగణనలో కులాల వారీగా వివరాలు నమోదు చేస్తామని సమాధానమిచ్చాయని, అయితే కులరహితులు, మతరహితుల అంశంపై స్పష్టత ఇవ్వలేదని సంఘం తెలిపింది. దీంతో మరోసారి రిమైండర్ లేఖలు పంపినా స్పందన లేకపోవడంతో న్యాయపోరాటానికి దిగినట్లు పేర్కొంది. ఈ అంశంపై హైకోర్టులో డ్బ్లూ. చీశీ. 30829/2024తో పాటు న్యాయపరమైన చర్యలు చేపట్టినట్లు వివరించింది.

తెలంగాణలో సాధ్యమైంది.. దేశవ్యాప్తంగా ఎందుకు కాదు?

కులరహితులు, మతరహితుల వివరాల నమోదు ఆచరణలో సాధ్యమేనని తెలంగాణ సామాజిక, కుల గణన సర్వే నిరూపించిందని సంఘం పేర్కొంది. 2024లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో తమ న్యాయపోరాటం, హైకోర్టు మధ్యంతర ఆదేశాల ఫలితంగా ఈ వివరాల నమోదుకు అవకాశం కల్పించారని తెలిపింది.ఆ సర్వేలో కులరహితులకు '999', మతరహితులకు '01' కోడ్ కేటాయించగా, కులాంతర వివాహాల వివరాలను 55వ కాలమ్‌లో నమోదు చేసినట్లు వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గణాంకాల ప్రకారం సుమారు 12 లక్షల మంది, అంటే రాష్ట్ర జనాభాలో 3.4 శాతం మంది తమను కులరహితులుగా ప్రకటించుకున్నారని పేర్కొంది. కులవ్యవస్థను తిరస్కరిస్తూ సమానత్వం, మానవత్వం ఆధారంగా జీవించాలనుకునే ప్రజలు గణనీయ



సంఖ్యలో ఉన్నారనడానికి ఈ గణాంకాలే నిదర్శనమని అభిప్రాయపడింది.

గెజిట్‌లో రెండు అంశాలు.. కానీ ప్రత్యేక గుర్తింపు లేదు

కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 14న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో జనగణన సందర్భంగా సేకరించనున్న 40 అంశాలను పేర్కొందని సంఘం తెలిపింది. ఇందులో 9వ అంశంగా మతం, 10వ అంశంగా కులం (ఎస్సీ, ఎస్టీ, ఇతర కులాలు) వివరాల నమోదు ఉన్నప్పటికీ, కులరహితులు, మతరహితుల కోసం ప్రత్యేక ఎంపికలు లేవని అభ్యంతరం వ్యక్తం చేసింది.అక్టోబర్ 30న విడుదలైన గెజిట్ ప్రకారం 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనగణన నిర్వహించనున్నారని, జనవరి 10 నుంచి 24 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించారని గుర్తుచేసింది. ఈ ప్రక్రియలోనూ 'నో కాస్ట్-నో రిలీజియన్'కు చోటు కల్పించలేదని పేర్కొంది.

రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛకు గుర్తింపు ఇవ్వాలి

రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం మతాన్ని ఆచరించే స్వేచ్ఛతోపాటు, ఏ మతాన్నీ అనుసరించకుండా ఉండే వ్యక్తిగత స్వేచ్ఛకు కూడా గుర్తింపు ఉందని సంఘం పేర్కొంది. అలాగే కులాన్ని ప్రకటించుకునే హక్కు ఉన్నట్లే, కుల గుర్తింపును తిరస్కరించే హక్కుకూ గౌరవం ఇవ్వాలని కోరింది.జనగణన కేవలం కులాలు, మతాల వారీగా జనాభాను లెక్కించే ప్రక్రియగా కాకుండా సమాజంలోని భిన్న అస్తిత్వాలను ప్రతిబింబించేలా ఉండాలని అభిప్రాయపడింది. కులరహిత సమాజ నిర్మాణం దిశగా ప్రభుత్వ గణాంకాల్లోనూ కులరహితులు, మతరహితులకు ప్రత్యేక గుర్తింపు కల్పించడం అవసరమని కుల నిర్మూలన సంఘం స్పష్టం చేసింది.ఈ సమావేశంలో సంఘం గౌరవ సలహాదారులు సి.ఎల్.ఎన్. గాంధీ, అధ్యక్షుడు వహీద్, ఉపాధ్యక్షులు జ్యోతి, సూర్య నారాయణ, ప్రధాన కార్యదర్శి కృష్ణ చంద్ తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు డి.వి. రామకృష్ణ, అడ్వకేట్ సురేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు గ్రేస్, ప్రభాకర్, రఫి, ఈశ్వర్ లింగం, సూర్య సుధ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘం భవిష్యత్ కార్యాచరణ, చేపట్టాల్సిన కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ప్రజలకు హాని చేసే సియాంగ్ ప్రాజెక్ట్



అరుణాచల్‌ప్రదేశ్‌లో దేశచరిత్రలోనే అతి పెద్దదైన సియాంగ్ అప్పర్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ (ఎస్‌యుఎంపి) నిర్మాణానికి వ్యతిరేకంగా అనేక ఏళ్లుగా ఆ ప్రాంత ఆదివాసీ ప్రజానీకం సాగిస్తున్న ఆందోళనలు మళ్ళీ మరొకసారి తీవ్రరూపం దాల్చాయి. ఆది, గాలో, నియిషి, ఇడు, మిష్మి వంటి అనేక ఆదివాసీ తెగల ప్రజలు ఎక్కువగా నివసించే ఆ ప్రాంతంలో ఇప్పుడు తీవ్ర ఉద్రిక్తత నెలకొని ఉంది. సియాంగ్ ఇండిజినియస్ ఫార్మర్స్ ఫోరం (ఎస్ఐ ఎఫ్ఎఫ్), ఆది బానీ కేబాంగ్ యునైటెడ్, ఆది గాలో వెల్ఫేర్ సొసైటీ, ఆల్ అప్పర్ సియాంగ్ జిల్లా విద్యార్థి సంఘం (ఎయుఎస్‌డిఎస్‌యు), సియాంగ్ పీపుల్స్ ఫోరం (ఎస్ పి.ఎఫ్), లోయర్ సియాంగ్ డామ్ బాధితుల ఫోరం, ఇంకా మరి కొన్ని సంస్థలు సియాంగ్ డామ్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నాయి.ఈ డ్యామ్ నిర్మాణం వల్ల పర్యావరణానికి తీవ్రమైన ముప్పు వాటిల్లడంతోపాటు 1,25,000 నుండి ఒక లక్ష యాభైవేల మంది ఆదివాసీ తెగల ప్రజలు నిర్వాసితులు కావచ్చు అని ఒక అంచనా.ముంపునకు గురి అయ్యే 27 గ్రామాలలో, 20 గ్రామాలు అప్పర్ సియాంగ్ జిల్లాలో, మరో 7 గ్రామాలు సియాంగ్ జిల్లాలో ఉన్నాయి. మరో 56 గ్రామాలు ఈ డ్యామ్ వల్ల ప్రభావితం అవుతాయి. అంతేకాదు. అప్పర్ సియాంగ్ జిల్లా ప్రధాన కేంద్రం అయిన యింగ్ కియాంగ్ కూడా ముంపు ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది.అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్ర మొత్తం జనాభాలో 11% మంది ప్రజలు నిర్వాసితులు అవుతారని ఒక అంచనా. ప్రజలు నివసించే ఒక ప్రాంతాన్ని కేవలం ఒక నేలగా మాత్రమే చూడటానికి వీలు లేదు. అక్కడ వాళ్ళ చరిత్ర, సాంస్కృతిక మూలాలు, వాళ్లు ఏర్పరచుకున్న ఒక జీవన విధానం, వాళ్ల మతపర విశ్వాసాలు, వారి ఉద్వేగాలు, జ్ఞాపకాలు వంటి అనేక అంశాలు అక్కడి నేలతో, నదితో, పర్యావరణంతో ముడిపడి ఉంటాయి. ఎన్నో తరాల శ్రమతో ప్రజలు ఆ ప్రాంతంలో తయారు చేసుకున్న వ్యవసాయ భూములు, తోటలు, జీవనాధారాలు కూడా ముంపునకు గురి అవుతాయి.బలవంతపు వలసలు అభద్రతకు, మానవ జీవన విధ్వంసానికి కారణం అవుతాయి. వాళ్ళ జీవితాలు మరెన్నడూ గతంలోలా ఉండవు. సియాంగ్ బేసిన్, ఈస్టర్న్ హిమాలయ ప్రాంతాలు ఎంతో జీవవైవిధ్యంతో కూడిన, అడవులు, అరుదైన జీవజాలంతో ఉన్న ప్రాంతం. అనేక నదీ వ్యవస్థలు అక్కడ ఉన్నాయి. అంతేకాదు భూకంపాలు, దగ్గరలో ఉన్న హిమాలయాల నుండి మంచు గ్లేసియర్స్ కరిగే, హఠాత్తుగా వరదలు వచ్చే ప్రమాదాలు ఉన్న సున్నితమైన ప్రాంతం అది. ఇలాంటి చోట్ల పెద్ద రిజర్వాయర్లను కట్టడం అత్యంత ప్రమాదకరమైందని పర్యావరణవేత్తలు గట్టిగా చెబుతున్నారు.2008 ప్రాంతంలో అప్పుడు అధికారంలో ఉన్న యుపిఏ ప్రభుత్వం సియాంగ్ నదిపై భారీ ఆనకట్ట నిర్మాణాన్ని ప్రతిపాదించింది. ఆ తరువాత ఈ ప్రతిపాదన క్రమంగా 11,200 మెగావాట్ల (ఎండబ్లు)విద్యుత్ ఉత్పత్తి చేసే, భారతదేశంలోనే అతిపెద్ద బహుళార్ధ జలవిద్యుత్ ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంది. ఈ ప్రాజెక్టు వాస్తవ రూపం ధరించబోతున్నదని అర్థమైన తరువాత, 2017 నుండి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తమ నిరసన తెలిపారు. ప్రాజెక్టు కోసం చేస్తున్న సర్వేలను అడ్డుకున్నారు.అప్పటికి తాత్కాలికంగా ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం నిలిపివేసినప్పటికీ, ప్రభుత్వం ఈప్రతిపాదనను పూర్తిగా విరమించుకోవడం మాత్రం ఎన్నడూ చేయలేదు. చైనా, టిబెట్ ప్రాంతాల్లో యార్లుంగ్ సాంగ్ పో నదిగా పిలిచే ఈ నది, భారతదేశంలోని, అరుణాచల్‌ప్రదేశ్ లోకి ప్రవేశించాక దానినే మనం సియాంగ్ నదిగా పిలుస్తాం. 2020లో చైనా ప్రభుత్వం మెడోగ్‌లో 60,000 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక భారీ ప్రాజెక్టు నిర్మాణాన్ని తలపెట్టిందని వార్తలు రాగానే, చైనా ప్రాజెక్టు మన జాతీయ భద్రతకు ముప్పు, అది విడుదల చేసే వరద నీటిని అడ్డుకోవాలి అనే పేరిట మళ్ళీ మన దేశంలో హడావిడి మొదలైంది.2022 ఏప్రిల్ మాసంలో కేంద్ర ప్రభుత్వం సియాంగ్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, ఆర్థిక, సామాజిక పరిణామాలను, ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలను అంచనా వేయడం, అవసరమైన గ్రామాలను గుర్తించటంకోసం ఒక సర్వేని నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పిసి) ద్వారా చేసేందుకు ప్రభుత్వం పూనుకుంది. ఈ ప్రక్రియ మొత్తంలో ఏమాత్రం పారదర్శకత లేకపోవడం, సర్వే ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కేంద్ర సాయుధ బలగాలను మోహరించడం, కొందరు ప్రజల్ని బెదిరించి మరీ ఎంఒఎలు చేసుకోవడం, ప్రజల్లో అనేక అనుమానాలకు కారణమైంది. ప్రజల వ్యతిరేకతను పట్టించుకోకుండా, వారి నిరసనలు అణచివేస్తూ బిజెపి ప్రభుత్వం పని చేస్తూ వుండటం మరింత ప్రజా ఆగ్రహానికి కారణమైంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో సియాంగ్ డామ్ నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సంఘాలన్నీ ఐక్యంగా, అక్టోబర్ 23వ తేదీన, పన్నెండు గంటలపాటు అరుణాచల్ బంద్‌కు పిలుపునిచ్చాయి. ముఖ్యంగా యువకులు పెద్ద సంఖ్యలో ఈ నిరసనల్లో పాల్గొన్నారు.ఈస్ట్ సియాంగ్ ఫాసీఘాట్‌లో ఈ బంద్ హింసాత్మక రూపం తీసుకుంది. నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌స్టేషన్ (ఎన్‌హెచ్‌పిసి) కార్యాలయానికి, ఒక పోలీస్ స్టేషన్‌కు, ఇద్దరు ఎంఎల్ఎల ఇళ్ళకు ఆందోళనకారులు నిప్పుపెట్టారని, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఇంటిపైనా దాడులు చేశారని పోలీసులు అనేక మందిని అరెస్టు చేశారు. తాము ప్రశాంతంగా నిరసన ప్రదర్శనలు చేస్తున్నప్పుడు, గుర్తుతెలియని కొందరు వ్యక్తులు ప్రవేశించి, పేలుడు వస్తువులను విసిరేస్తూ, గందరగోళం సృష్టించారని, ఈ పేరుతో న్యాయమైన తమ ఆందోళనను అణచివేయడం కోసమే పథకం ప్రకారం కావాలనే ఎవరో ఇలాంటి పని చేశారని నిరసనకారులు అన్నారు.అక్టోబర్ 31న న్యూఢిల్లీలోని అరుణాచల్ భవన్ వెలుపల యూత్ ఫర్ చేంజ్ (వైఎఫ్‌సి), ఇంకా మరికొన్ని సంస్థలు చేసిన నిరసన ప్రదర్శనపై పోలీసులు బలప్రయోగానికి, స్త్రీలపై లైంగిక హింసకి దిగారు. ఇప్పుడు అరుణాచల్ అంతటా నిరవధిక నిరసనలకు, పాదయాత్రకు నిరసనకారులు పిలుపునిచ్చారు. నవంబర్ 2వ తేదీ కూడా 36 గంటల బంద్ జరిగింది. కొంతకాలంగా కేంద్ర పారా మిలిటరీ బలగాలు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, అరుణాచల్ పోలీసులు కలిసి స్థానిక ప్రజలపై బెదిరింపులకు, దౌర్జన్యాలకు దిగుతున్నారని ఆ ప్రాంత ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. అంతేకాదు అనేకమంది నిరసనకారులపై ఉపా (యుఎపిఎ) కేసుల్ని నమోదు చేసి అరెస్టు చేస్తున్నారు. అరుణాచల్‌ప్రదేశ్ యాక్టివిటీస్ (ప్రివెన్షన్ యాక్ట్) 2014 కింద ఇప్పటికే ప్రాజెక్టు వల్ల ముంపుకు గురి అవుతున్న గేకు, రిగా, యుజింగ్, సిమోంగ్ వంటి పలు గ్రామాలకు చెందిన అనేక మంది డామ్ వ్యతిరేక కార్యకర్తలను, నాయకులను బిజెపి ప్రభుత్వం అరెస్ట్ చేసింది.'మాపై తుపాకులను ఎక్కుపెట్టి, అక్రమ కేసులకు, నిర్బంధాలకు మమ్మల్ని గురిచేస్తూ ప్రభుత్వం చర్చల గురించి మాట్లాడడంలో అర్థం లేదు. మొదట మాపై పెట్టిన కేసులు అన్నీ ఉపసంహరించుకొని, అరెస్టు చేసిన వాళ్లని బేషరతుగా విడుదల చేయాలి. సైన్యాన్ని వెనక్కు పంపాలి' అని ఎస్ఐఎఫ్ఎఫ్, నాయకుడు దుబిత్ సిరామ్ అన్నాడు. గ్రామగ్రామాన ప్రజలు 'సర్వే వద్దు, డ్యాం వద్దు' అని బ్యానర్లు కట్టుకుని ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఉన్నారు. ఈ నేపథ్యంలోనే, బిజెపి ముఖ్యమంత్రి పెమా ఖాండు చర్చలకు సిద్ధమని ప్రకటించినా ప్రభుత్వంతో చర్చించడానికి ఉద్యమ నాయకులు నిరాకరించారు. కాగా, ఎట్టి పరిస్థితుల్లోనూ సియాంగ్ డ్యాం నిర్మాణాన్ని ఆపేది లేదని మరో వంక బిజెపి ఎంఎల్ఎలు బాహాటంగా ప్రకటిస్తూ ఉన్నారు. అనేక ఏళ్లుగా ప్రపంచవ్యాప్తంగా పెద్ద డ్యాముల నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి. సర్దార్ సరోవర్ డ్యాంకి వ్యతిరేకంగా మేధా పాట్కర్ నాయకత్వం లో నర్మదా బచావో ఆందోళన దశాబ్దాల తరబడి కొనసాగింది. గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతాల్లో రెండు లక్షల యాభై వేలకుపైగా ప్రజలు నిర్వాసితులయ్యారు. వందలాది గ్రామాలు, పంట భూములు, అడవులు నీట మునిగాయి.అయినా ఆ ప్రాజెక్టు ఆగలేదు. అలాగే భూకంపాలు ఎక్కువగా సంభవించే ఉత్తరాఖండ్ లో భగీరథీ నదిపైన తెహ్రీ ఆనకట్టవల్ల లక్షమంది నిర్వాసితులు అయ్యారు. 25 ఏళ్లపాటు స్థానిక ప్రజలు ఆందోళన చేశారు ఆ ప్రాజెక్టు ఆపాలని. కేరళలో పెరియార్ నదిపైన ముల్ల పెరియార్ ఆనకట్ట,

ఏపీలో ఈ మూడు నగరాలు..జాతీయ స్థాయిలో రికార్డులు

విశాఖపట్టణం,కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతి ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశుభ్రత సర్వే ఫలితాలను వెల్లడిస్తుంటుంది. దేశంలో పరిశుభ్రతను పెంపొందించడం.. స్వచ్ఛతను కాపాడటం దీని వెనుక ఉన్న ఉద్దేశం. పరిశుభ్రమైన నగరాల జాబితాను ప్రకటించి.. వాటికి ప్రోత్సాహకాలను కేంద్రం అందిస్తూ ఉంటుంది. ఈసారి కేంద్రం ప్రకటించిన జాతీయ ర్యాంకింగ్ ల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్లోని మూడు పట్టణాలు కీలక స్థానాలలో నిలిచాయి. తద్వారా ఏపీలో మూడు పట్టణాల గురించి జాతీయస్థాయిలో చర్చ నడుస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు.. అమలు చేస్తున్న విధానాలను ఇతర రాష్ట్రాలు అధ్యయనం చేస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సర్వే ఫలితాల ప్రకారం దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా మహారాష్ట్రలోని నవి ముంబై నిలిచింది. రెండో స్థానంలో గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ నగరం నిలిచింది. ఇక మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నిలిచింది.దక్షిణాది ప్రాంతాలలో విజయవాడ కంటే ఎన్నో పెద్ద నగరాలు ఉన్నాయి. హైదరాబాద్.. చెన్నై.. బెంగళూరు.. తిరువనంతపురం వంటి నగరాలు ఉన్నప్పటికీ.. వాటన్నిటిని దాటేసి విజయవాడ దేశంలోనే మూడవ స్వచ్ఛ నగరంగా ఎదగడం అంటే మామూలు విషయం కాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో పరిశుభ్రత మీద ప్రధానంగా ఫోకస్ చేసింది. తడి చెత్త.. పొడి చెత్తను

ప్రజలు ఉచిత విద్యుత్ వదులుకుంటే.. ఎన్డీఏ ఓట్లు తిరిగిస్తుందా?

పాట్నా:బిహార్‌లో 125 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ధనికులు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని వదులుకోవాలని ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి చేసిన విజ్ఞప్తిపై జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ ఘాటుగా స్పందించారు. ప్రజలు ఉచిత విద్యుత్ వదులుకోవాలంటే.. మరి ఎన్నికల్లో మీకు వేసిన ఓట్లను ఎన్డీఏ ప్రజలకు తిరిగి ఇచ్చేస్తుందా? అంటూ ప్రశ్నించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్డీఏ ఇచ్చిన కీలక హామీల్లో కుటుంబానికి నెలకు 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ఒకటిగా ఉంది. ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై విద్యుత్ సబ్సిడీ భారం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆర్థికంగా స్థోమత ఉన్నవారు స్వచ్ఛందంగా ఉచిత విద్యుత్ ప్రయోజనాన్ని వదులుకోవాలని సీఎం సమ్రాట్ చౌదరి కోరారు. ధనికులు ఈ సౌకర్యాన్ని వదులుకుంటే ఆదా అయ్యే నిధులను రాష్ట్ర అభివృద్ధికి, పేదల సంక్షేమానికి వినియోగించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

డిసెంబర్ 1 నుంచి ప్రత్యేక కార్యక్రమం

ఉచిత విద్యుత్ పథకం నుంచి వైదొలగాలనుకునే వినియోగదారుల కోసం డిసెంబర్ 1 నుంచి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు విద్యుత్ శాఖ ప్రకటించింది. ఇందుకోసం వినియోగదారులకు ఎస్ఎంఎస్‌లు పంపించి, అందులోని లింక్ ద్వారా వెబ్‌సైట్‌లో పేర్లు తొలగించుకునే అవకాశం కల్పించనున్నారు. ఒక కుటుంబానికి ఏడాదికి సగటున రూ.10 వేల వరకు విద్యుత్ ప్రయోజనం అందుతోందని ప్రభుత్వం చెబుతోంది.

ఓట్లకు ఉచిత విద్యుత్‌కు లింకేంటి?



సీఎం విజ్ఞప్తిపై ప్రశాంత్ కిశోర్ రాజకీయ కోణంలో స్పందించారు. ఎన్నికలకు ముందు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చి ప్రజల ఓట్లు పొందిన తర్వాత, ఇప్పుడు ఆ ప్రయోజనాన్ని వదులుకోవాలని కోరడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలు తమకు ఇచ్చిన ఓట్లను వెనక్కి అడిగితే ఎన్డీఏ తిరిగి ఇస్తుందా? అన్నది ఆయన వ్యాఖ్యల్లో ప్రధాన ప్రశ్నగా నిలిచింది.

బిహార్‌లో మరో రాజకీయ పోరుకు తెరలేపిన ఉచిత విద్యుత్!

ఒకవైపు ప్రభుత్వ ఖర్చు తగ్గింపు, మరోవైపు ఎన్నికల హామీల అమలు.. ఈ రెండు అంశాల మధ్య బిహార్ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. నిజంగానే ధనికులు ఉచిత విద్యుత్‌ను వదులుకుంటారా? లేక ప్రశాంత్ కిశోర్ విమర్శలతో ఈ అంశం ఎన్డీఏకు రాజకీయ ఇబ్బందిగా మారుతుందా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

విజయసాయిరెడ్డి రాజకీయ పార్టీ.. వైసిపికి నష్టమేనా..



నెల్లూరు,వైసిపి మాజీ నాయకుడు.. విజయసాయిరెడ్డి తన కొత్త పార్టీని ప్రకటించారు. పరివర్తన రాజనీతి పార్టీ అంటూ దానికి పేరు పెట్టారు. జెండాను కూడా ఆవిష్కరించారు. దేశభక్తి.. ప్రజల సంక్షేమం.. ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణ తమ ప్రధాన లక్ష్యాలని ఆయన ప్రకటించారు.వైసిపి నుంచి నాయకులు బయటికి వస్తారా.. ఇది ఈ పార్టీకి సంబంధించిన కీలకమైన అంశం. విజయసాయిరెడ్డి ఒకప్పుడు వైసీపీలో కీలక నాయకుడు. జగన్ కు అత్యంత సన్నిహితుడు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా.. పార్లమెంటు వ్యవహారాలలో కీలకపాత్ర పోషించారు. గత ఎడాది జనవరిలో రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఇప్పుడు కొత్త పార్టీని ప్రకటించారు.కొత్త పార్టీ ప్రకటించిన విజయ సాయి రెడ్డికి వైసీపీలో ఉన్న పాత పరిచయాలు ఉపయోగపడే అవకాశం ఉంది. ముఖ్యంగా పార్టీలో ప్రాధాన్యం కోల్పోయిన నాయకులు.. జగన్ నాయకత్వం మీద అసంతృప్తితో ఉన్న నాయకులు.. రాజకీయంగా కొత్త వేదిక కోసం ఎదురుచూస్తున్న యువ నాయకులు విజయసాయి రెడ్డికి ఉపయోగపడే అవకాశం ఉంది.విజయసాయిరెడ్డి తన పార్టీని కేవలం వైసీపీకి ప్రత్యామ్నాయంగా కాకుండా టిడిపి.. వైసిపి.. జనసేనకు భిన్నమైన రాజకీయ వేదికగా పరిచయం చేశారు. ఈ ప్రకారం ఆయన మూడు పార్టీలకు బయట ఉన్న ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. విజయసాయి రెడ్డి ప్రకటించిన ప్రతిపాదనలలో కొన్ని ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. 25 నుంచి 40 సంవత్సరాల వయసు ఉన్న యువతకు 66% టికెట్లు ఇస్తారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తారు. సౌర విద్యుత్ ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తారు. నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు భృతి కల్పిస్తారు. ఇవి ఆయన గతంలో ప్రకటించిన ప్రతిపాదనలు.విజయ సాయిరెడ్డికి నెల్లూరు ప్రాంతంలో పాటు ఉత్తరాంధ్రలో రాజకీయ పరిచయాలు ఉన్నాయి. జగన్ తో సుదీర్ఘకాలం పనిచేసిన నాయకుడు ఇప్పుడు రాజకీయ వేదిక ఏర్పాటు చేయడం ఏపీ రాజకీయాలలో సంచలన పరిణామం లాగా మారింది. ఇది వైసిపి రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తుందో చూడాలి. 2029 అసెంబ్లీ ఎన్నికలకు ముందే పార్టీ సంస్థ గతంగా బలపడాలి. అభ్యర్థులను సిద్ధం చేసుకోవాలి. ప్రజల్లోకి తన విధానాలను తీసుకెళ్లాలి. ఇవన్నీ కూడా విజయసాయిరెడ్డి ముందు ఉన్న లక్ష్యాలు.విజయసాయి రెడ్డి పార్టీ పెట్టడం రాజకీయంగా కీలక పరిణామం. కానీ పార్టీ ఆవిర్భావ సభలో కనిపించే జనసమూహం కంటే.. ఆ తర్వాత గ్రామాలలో ఏర్పడే పార్టీ కమిటీలు.. చేరే నాయకులు.. ప్రజా సమస్యలపై చేసే పోరాటాలు.. వంటివి ఆ పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

కంగనా రనౌత్‌పై పోలీసు కేసు నమోదు



న్యూఢిల్లీ,నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ మరో వివాదంలో చిక్కుకున్నారు. గాంధీ కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో హిమాచల్ ప్రదేశ్ పోలీసులు ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో పాటు సంజయ్ గాంధీ, రాజీవ్ గాంధీల మరణాల గురించి అనుచిత రీతిలో పోస్టులు పెట్టారంటూ షిమ్లాకు చెందిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నవంబర్ 13న కేసు నమోదైంది; పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నవంబర్ 10 పోస్టులు, ఫోరెన్సిక్ విచారణ కోరిక

నవంబర్ 10న కంగనా రనౌత్ తన వెరిఫైడ్ సోషల్ మీడియా ఖాతా ద్వారా కొన్ని పోస్టులు పంచుకున్నారని షిమ్లా నివాసి, రిటైర్డ్ కెప్టెన్ అతుల్ శర్మ హిమాచల్ ప్రదేశ్ డీజీపీ అశోక్ తివారీకి ఫిర్యాదు చేశారు. ఆ పోస్టుల్లో ఇందిరా, సంజయ్, రాజీవ్ గాంధీల మరణాలకు సంబంధించి తప్పుదోవ పట్టించే, అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పోస్టుల అంశంపై సైబర్ ఫోరెన్సిక్ దర్యాప్తు నిర్వహించాలని కూడా పోలీసులను కోరారు.

అమెరికాలో విమానాలన్నీ బంద్.. 15 లక్షల మంది ప్రయాణికులకు కష్టాలు!



వాషింగ్టన్,ఒక్క కమ్యూనికేషన్ లోపం.. అమెరికా విమానయాన రంగాన్ని కుదిపేసింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వ్యవస్థలో కమ్యూనికేషన్ వైఫల్యంతో దేశవ్యాప్తంగా వేలాది విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లక్షలాది మంది ప్రయాణికులు గంటలతరబడి విమానాశ్రయాల్లోనే పడిగాపులు కాయాల్సి వచ్చింది. నాలుగు గంటలకుపైగా కొనసాగిన ఈ అంతరాయం.. అగ్రరాజ్య విమానయాన వ్యవస్థలో దశాబ్దాల నాటి సాంకేతిక లోపాలను మరోసారి తెరపైకి తెచ్చింది.అమెరికాలో శుక్రవారం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వ్యవస్థలో సాంకేతిక సమస్య తలెత్తింది. విమానాశ్రయాలు, విమానాల మధ్య సమాచార మార్పిడికి ఉపయోగించే కమ్యూనికేషన్ నెట్‌వర్క్ పనిచేయకపోవడంతో విమానాల బయలుదేరే ప్రక్రియను అధికారులు నిలిపివేశారు. సమస్యకు అసలు కారణమేంటన్నది వెంటనే గుర్తించలేకపోవడంతో నాలుగు గంటలకు పైగా విమాన రాకపోకలను నిలిపివేశారు. అమెరికాలోని ప్రధాన విమానాశ్రయాలన్నీ ఈ ఆదేశాలను అమలు చేశారు. కొన్ని విమానాలు రన్‌వేపైనే నిలిచిపోగా.. మరికొన్ని విమానాల్లోని ప్రయాణికులను దింపేశారు. విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఏం జరుగుతుందో తెలియక అయోమయానికి గురయ్యారు.విమానయాన విశ్లేషణ సంస్థ సిరియం లెక్కల ప్రకారం.. ఈ అంతరాయం ప్రారంభమైన తర్వాత శుక్రవారం సాయంత్రం 4 గంటల (భారత కాలమాన ప్రకారం శనివారం తెల్లవారుజామున 2.30 గంటలకు) నుంచి అమెరికా విమానాశ్రయాల నుంచి సుమారు 11 వేల విమానాలు

సరదాగా చెప్పానంటున్న మల్లారెడ్డి కోడలు



హైదరాబాద్,విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన ఆదర్శ కుటుంబం సినిమా ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మల్లారెడ్డి విద్యాసంస్థల వైస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతి రెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. సినిమా విడుదల రోజున కాలేజీకి సెలవు ఇవ్వనున్నట్లు ఆమె ప్రకటించడంపై విద్యార్థి సంఘాలు భగ్గుమంటున్నాయి. విద్యా సంస్థల్ని కమర్షియల్ సినిమాలకు పబ్లిసిటీ ప్లాట్ ఫార్మ్ గా మారుస్తున్నారని మేధావులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాంతో ప్రీతి రెడ్డి వివరణ ఇచ్చుకున్నారు..అసలేం జరిగిందంటే...ఈ ఏడాది అక్టోబర్ 23వ తేదీన హైదరాబాద్ లోని మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రాంగణంలో ఆదర్శ కుటుంబం సినిమా ట్రైలర్ లాంచ్ వేడుక జరిగింది. ఈ వేడుకల్లో హీరో వెంకటేష్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. మల్లారెడ్డి విద్యాసంస్థల వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతి రెడ్డి వేదికపై వెంకటేష్‌తో కలిసి డ్యాన్స్ చేశారు. ఆ ఉత్సాహంలో ఆమె సినిమా విడుదల రోజున విద్యార్థులకు కాలేజీ సెలవు ఇస్తున్నట్లు ప్రకటించారు.. దీన్ని అనేకమంది సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. ఒక కమర్షియల్ సినిమా ప్రమోషన్ కోసం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం పట్ల ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్యూ తదితర విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. విద్యాసంస్థలను పబ్లిసిటీ కేంద్రాలుగా మారుస్తున్నారని నెటిజన్ల నుంచి విపరీతంగా విమర్శలు వచ్చాయి. దీనివల్ల విద్యార్థుల చదువు దెబ్బతింటుందని తల్లిదండ్రులు సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని సీరియస్ గా తీసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు ఉన్నత విద్యామండలికి కూడా ఫిర్యాదు చేశారు. దాంతో కాలేజీ యాజమాన్యానికి ఇది తలనొప్పిగా మారింది. తాను ఒకటి తలిస్తే మరొకటియ్యిందని భావించిన ప్రీతి రెడ్డి మీడియా ముందుకు వచ్చారు.నేను సరదాగా విద్యార్థులకు సెలవు ప్రకటించాను, అంతే తప్ప అధికారికంగా ఎలాంటి సర్క్యులర్ జారీ చేయలేదని ఆమె స్పష్టం చేశారు. తమ కాలేజీలో ఏడాది పొడవునా విద్యార్థులు చదువుతుంటారని, పరిశోధనలు చేస్తుంటారని తెలిపారు. అందుకే కాలేజీకి పెద్ద సంఖ్యలో అడ్మిషన్స్ జరుగుతున్నాయని వివరించారు. అయినా తమ కాలేజీ విద్యార్థులు రెండు మూడు రోజులు సినిమా ఈవెంట్ వల్ల ఆనందంగా గడిపితే తప్పేంటని ఆమె ప్రశ్నించారు. వైస్ చైర్మన్ వివరణ తర్వాతైనా వివాదం సద్దుమణుగుతుందని ఆశిద్దాం.

2028 జూన్ 2 నాటికి కోహెడ మార్కెట్



హైదరాబాద్,గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజల అవసరాలు, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కోహెడ ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. హైదరాబాద్ శివారులోని రంగారెడ్డి జిల్లా కోహెడలో జెటర్ రింగ్ రోడ్డుకు ఆనుకుని దాదాపు 239 ఎకరాల విశాలమైన స్థలంలో ఈ మార్కెట్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ఆసియాలోనే అత్యంత ఆధునిక ప్రమా?కలతో కూడిన పండ్ల మార్కెట్‌గా దీనిని తీర్చిదిద్దుతున్నారు.తాజాగా ఈ ప్రాజెక్ట్ పురోగతిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, నిర్మాణ పనులకు సంబంధించి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఈ మెగా ప్రాజెక్ట్‌కు సంబంధించిన మొదటి దశ పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని, అలాగే 2028 జూన్ 2 నాటికి మొత్తం ప్రాజెక్ట్‌ను పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని, ఒకవేళ పనుల్లో జాప్యం జరిగితే కాంట్రాక్ట్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకునేలా నిబంధనలను సవరించాలని సూచించారు. అంతేకాకుండా, ఈ పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని కూడా ప్రభుత్వం నియమించింది.కొత్తపేట గడ్డిఅన్నారం మార్కెట్ స్థానంలో ప్రత్యామ్నాయంగా వస్తున్న ఈ కోహెడ మార్కెట్‌ను ఫ్రాన్స్‌లోని ప్రముఖ రంగిస్ మార్కెట్ తరహాలో అత్యున్నత వసతులతో డిజైన్ చేస్తున్నారు. పండ్ల నిల్వ కోసం అత్యాధునిక కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, భారీగా విక్రయాలు జరిపేందుకు వీలుగా ట్రేడింగ్ హాళ్లు, దేశీయ, అంతర్జాతీయ రవాణాకు అనుకూలమైన రోడ్డు కనెక్టివిటీ వంటి సమగ్ర మౌలిక సదుపాయాలు ఇందులో కల్పిస్తున్నారు.ఈ మార్కెట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే తెలంగాణ రైతులు తమ ఉత్పత్తులను దేశ విదేశాలకు ఎగుమతి చేసుకునేందుకు గొప్ప వేదిక లభిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ప్రాజెక్ట్ సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో రైతులు, వ్యాపారుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

మాటల్లో కాదు... చేతల్లో ఎక్కడ..అమలు కాని జగన్ వ్యూహాలు



గుంటూరు, వైసీపీఅధినేత వైఎస్ జగన్ కార్యకర్తలను దగ్గరకు తీసుకోవడం లేదు. అసలు వారిని గురించి పట్టించుకోవడం లేదు. కేవలం సమావేశాల్లో ప్రసంగాల్లో తప్ప ఆయన స్వయంగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన పాపాన పోలేదని వాపోతున్నారు. పార్టీ కోసం ఏమీ ఆశించకుండా పోరాడుతున్న కార్యకర్తలను అధికారంలో ఉన్నప్పుడు అంతే. లేనప్పుడు కూడా తీరు మారకపోవడాన్ని కొందరు తీవ్రంగా తప్పుపడుతున్నారు. మరొకవైపు వైసీపీ కోసం సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాలను నిర్వహించలేదు. ప్రధాన మీడియాకు పోటీగా కార్యకర్తలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడుతున్నా వారిని గుర్తించడం లేదని, కనీసం గుర్తింపు కార్డు కూడా ఇవ్వకపోవడమేంటని వైఎస్ జగన్ ను కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. కార్యకర్తల బీమా పథకాన్నికూడా అమలు చేయడం లేదు. కానీ నిన్న గాక మొన్న వచ్చిన పార్టీలు కూడా బీమా సౌకర్యాలను కల్పిస్తుంటే పార్టీ పెట్టి ఇన్నేళ్లవుతున్నా పట్టించుకోకపోవడాన్ని బట్టి జగన్ కు క్యాడర్ పట్ల ఎంత మమకారం ఉందో అర్థమవుతుందని తెలిపారు. పెట్టుబడిదారులకు రక్షణ చట్టం స్వచ్ఛందంగా పనిచేస్తున్న వారిని... వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ సోషల్ మీడియా విభాగంతో సమావేశం నిర్వహించారు. కానీ వారంతా డబ్బులు తీసుకుని పనిచేసేవారని, అయితే స్వచ్ఛందంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ పై అభిమానంతో కష్టపడుతున్న వారిని మాత్రం గుర్తించడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు దొడ్డ అంజిరెడ్డి తదితర నేతల ఆధ్వర్యంలో సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం జరిగిందని, అంతే తప్ప జగన్ ఇందులో పాల్గొనకపోవడాన్ని కూడా తప్పుపట్టింది. 2024న విశాఖపట్నం జిల్లా పెదిపాలెంలోని చెన్నాస్ కన్వెన్షన్ హాల్‌లో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో జగన్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత ఎక్కడని ప్రశ్నిస్తున్నారు. రాబోయే రోజుల్లో సోషల్ మీడియా వర్కర్లతో ప్రత్యేకంగా ఎక్కడెక్కడ సమావేశాలు నిర్వహిస్తారనే పూర్తి షెడ్యూల్ వివరాలు అందుబాటులో లేవు. ఎంత సేపటికి నియోజకవర్గాల ఇన్ ఛార్జులతోనే సమావేశమవుతున్నారని, పార్టీ గెలుపునకు కష్టపడే వారికి గుర్తింపు దక్కడం లేదని అంటున్నారు. కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పిస్తామని జగన్ ప్రకటన కూడా ఆచరణలో సాధ్యం కావడం లేదని కొందరు సోషల్ మీడియా వేదికగా వాపోతున్నారు. నాడు జగన్ ఏదైనా అనుకోని ఘటనలోనో, ప్రమాదవశాత్తూ మరణించిన వైసీపీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తరఫున రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లుఈ ఏడాది సెప్టంబరు లో వైఎస్ జగన్ ప్రకటించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తుందని పార్టీ పేర్కొంది. ఆర్థిక సాయం పొందేందుకు పార్టీ జారీ చేసిన ఐడి కార్డులు మరియు అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుందని చెప్పింది. అయితే ఇప్పటి వరకూ దానిపై ముందడుగు పడలేదని అంటున్నారు. సోషల్ మీడియా వేదికగా అధికార పార్టీ పై పోరు చేస్తున్న కార్యకర్తలకు న్యాయ సహాయం విషయంలో అన్యాయం జరుగుతుందన్నారు. కేసులు ఎదుర్కొంటున్న సోషల్ మీడియా కార్యకర్తలకు పార్టీ తరఫున పూర్తి న్యాయ సహాయం అందిస్తామని, వారి వేధింపులను నమోదు చేసేందుకు 'డిజిటల్ డైరీ'ని ఉపయోగిస్తామని జగన్ చెప్పినా అది పెద్దగా వర్క్ అవుట్ కావడం లేదని అంటున్నారు. జగన్ ఇప్పటికీ మారకపోతే మొన్నటి ఎన్నికల పరిస్థితి తప్పదు.

టీడీపీ తమ్ముళ్లలో బయటపడుతున్న అసంతృప్తి



కాకినాడ, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ నాయకత్వంపై క్యాడర్ అంత సంతృప్తికరంగా లేరు. ఇటీవల జరిగిన జరిగిన పట్టణ స్థానిక సంస్థలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించినప్పటికీ, సీట్ల సర్దుబాటు మరియు స్థానిక నాయకత్వ నిర్ణయాలపై తెలుగుదేశం పార్టీ క్యాడర్‌లో పలుచోట్ల అసంతృప్తి వ్యక్తమైంది. కూటమి ధర్మం పేరుతో మిత్రపక్షాలకు సీట్లు కేటాయించడంపై క్షేత్రస్థాయి శ్రేణులు, ఆశావహులు తమ అసహనాన్ని వెళ్లగక్కారు. పార్టీ నుంచి కష్టపడిన తమకు ఎలాంటి పదవులు ఇవ్వకుండా, టీడీపీ కార్యకర్త జెండా వదలకుండా పనిచేస్తాడని చంద్రబాబు కితాబు ఇవ్వడాన్ని కొందరు సోషల్ మీడియా వేదికగా తప్పుపడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, లేనప్పుడు మరొకలా వ్యవహరించడం ఈ నాయకత్వానికి పరిపాటిగా మారిందని, సీటు దక్కకపోతే రెబల్స్ గా పోటీ చేస్తే తిరిగి పార్టీలోకి చేర్చుకోలేదని చంద్రబాబు చెప్పడంపై కూడా కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సమాచారం చూడండికూటమి సీట్ల పంపకాలపై అసంతృప్తిగా క్యాడర్ లో నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో టీడీపీ 89, జనసేన 25, బీజేపీ 9 స్థానాల్లో పోటీ చేసేలా సీట్ల పంపకాలు జరిగాయి. అయితే, రెండు దశాబ్దాలుగా కోర్టు కేసులతో పోరాడి ఎన్నికలకు సిద్ధం చేసిన రాజాం మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని జనసేనకు కేటాయించడంపై స్థానిక టీడీపీ నేతలు ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్‌కు వినతిపత్రం ఇచ్చి తమ అసంతృప్తిని అధిష్టానానికి తెలియజేశారు. తమ అభిప్రాయాలను తీసుకోకుండా, స్థానిక సంస్థల నాయకత్వం మననులో ఉన్నది తెలుసుకోకుండా, కనీసం ఎమ్మెల్యేలను కూడా భాగస్వామ్యులుగా చేయకుండా నిర్ణయం తీసుకోవడం ఏంటని కొందరు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అధికారంలోకి వచ్చినప్పుడల్లా తమను పదవులకు దూరం చేయడం, అధికారం కోల్పోయిన తర్వాత మీ తర్వాతే ఎవరైనా అని ప్రకటనలు చేయడం షరా మామూలుగా మారిందని సోషల్ మీడియాలో క్యాడర్ చేస్తున్న కామెంట్స్ వైరల్ గా మారాయి.రెబల్స్‌పై అధిష్టానం వేటు వేయడాన్ని కూడా తప్పుపడుతున్నారు. టికెట్లు దక్కని ఆశావహులు పార్టీ ఆదేశాలను ధిక్కరించి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగితే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. పలు జిల్లాలకు చెందిన 11 మందికి పైగా నేతలను టీడీపీ సస్పెండ్ చేసిందని, విజయనగరం, కృష్ణా, ఆలూరు, జెడి నెల్లూరు తదితర నియోజకవర్గాల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే కారణంతో ఈ చర్యలు తీసుకుంటే కార్యకర్తలకు ఏం సందేశం ఇవ్వగలరని వారు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గాల్లో వర్గ విభేదాలు. స్థానిక సంస్థల ఎన్నికల టికెట్ల కేటాయింపు మరియు సమన్వయకర్తల నియామకం విషయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట వంటి నియోజకవర్గాల్లో టీడీపీ నాయకుల మధ్య అంతర్గత విభేదాలు, వర్గ పోరు బహిర్గతమైన విషయాన్ని గుర్తించలేదని, కార్యకర్తలకు మాత్రం అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమాచారం చూడండిరాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ మిత్రపక్షాలకు సీట్లు ఇలాగే పంచుకుంటూ పోతే సాధారణ ఎన్నికలకు మనసుపెట్టి పనిచేసేదవరని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నలకు చంద్రబాబు మాత్రమే సమాధానమివ్వాలని కోరుతున్నారు.

Edited, Printed, Published & owned by KOTAGIRI CHANDRA SHEKAR, Published From, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001, Printed at KOTAGIRI GRAPHICS & KOTAGIRI OFFSET PRINTER, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001. Editor: KOTAGIRI CHANDRA SHEKAR, RNINo. TELTEL/2022/86880, Cell:9440164140